ఈరోజు

బీఆర్ఎస్‌లోకి ఏపూరి సోమన్న?

హైదరాబాద్: వైఎస్సార్ టీపీ నాయకుడు ఏపూరి సోమన్న బీఆర్ఎస్ లోకి చేరనున్నారు. ఇవాళ మంత్రి కేటీఆర్ తో ఆయన భేటీ అయ్యారు. ఎవని పాలయ్యిందిరో తెలంగాణ.. ఎవడేలుతున్నాడురో తెలంగాణ అంటూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై గళమెత్తిన ఏపూరి ఆ తర్వాత షర్మిల పార్టీలో చేరారు. ప్రస్తుతం వైఎస్సార్ టీపీ కాంగ్రెస్ లో విలీనం కానున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో సోమన్న కేటీఆర్ తో సమావేశం కావడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

సంపుటి 3 సంచిక 225 హైదరాబాద్, సెప్టెంబరు 23 శనివారం 2023 4 పేజీలు వెల : 2.00



బీజేపీలో నేతల అంతర్యుద్ధం..!

హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికల హీట్ రోజురోజుకూ పెరుగుతోంది. అన్ని పార్టీలు ప్రత్యర్థులను ఇరుకున పెట్టడంపై ప్రధానంగా దృష్టిసారిస్తున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ 115 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. కాంగ్రెస్ జాబితా ఈనెల 24న ప్రకటించనుంది. అయితే బీజేపీలో ఇప్పటి వరకు అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కసరత్తు జరగలేదు. కేవలం దరఖాస్తుల ప్రక్రియ వరకే పరిమితమయ్యారు. 6 వేలకు పైగా అప్లికేషన్లు వచ్చాయి. అందులో నుంచి అభ్యర్థులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తారనేది ఇప్పటి వరకు క్లారిటీ లేదు. వీటిపైనే బీజేపీ రాష్ట్ర నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. ఇప్పటికే ఉన్న సమస్యలకు తోడు ఈటల రాజేందర్, విజయశాంతి వ్యవహారం తోడైంది. దీంతో బీజేపీ పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా మారింది. ఫైర్ బ్రాండ్ విజయశాంతి కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ప్రాధాన్యత దక్కడంలేదని అసంతృప్తితో ఉన్నారు. కొద్ది రోజులుగా ట్వీట్లతో హాట్ టాపిక్ గా మారారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి మాట్లాడే అవకాశం ఇచ్చి తనకు ఇవ్వకపోవడంతో ఆమె అలిగి వెళ్లిపోయారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో వేదికను పంచుకోవడం ఇష్టంలేదని బహిరంగంగానే సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెళ్లగక్కారు. అలాగే బండి సంజయ్ మార్పుపైనా హర్ట్ అయ్యారని మొదటి నుంచి ప్రచారం జరిగింది. ఇందుకు కారణం ఈటలే అని పలువురు చర్చించుకుంటున్నారు. తాజాగా తాను పార్టీ మారుతున్నారని సొంత పార్టీ నేతలే ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయిన రాములమ్మ ఎవరిని ఉద్దేశించి ఆ ట్వీట్ చేశారనేది ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాకుండా చిట్ చాట్ పేరుతో పార్టీ అంతర్గత విషయాలను లీకులివ్వలబోనంటూ చేసిన ట్వీట్ ఎవరిని ఉద్దేశించి అన్నారనేది ఆసక్తికరంగా మారింది. ఇక పోతే ఈటల రాజేందర్ సైతం తనపై పలువురు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మీడియా సమావేశంలో చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి అన్నది కూడా ఆసక్తికరంగా మారింది. టిఫిన్ మీటింగ్, లంచ్ మీట్లకు భయపడేది లేదని రాజేందర్ ఘాటుగా స్పందించారు. ఎవరికి వారుగా ఎదగాలి తప్పితే పక్కవారిని తొక్కి పైకొచ్చే పద్ధతిని మార్చుకోవాలని ఈటల స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించారన్నదే చర్చనీయాంశంగా మారింది. మొత్తానికి ఈ ఇద్దరి నాయకుల గురించే బీజేపీలో చర్చ జరగుతోంది. ఎన్నికల సమయంలో ఇలాంటి అంతర్యుద్ధాలు పార్టీని ఎలాంటి పరిస్థితులకు తీసుకెళ్తుందో చూడాల్సిందే.

అంగన్వాడీల సేవలను గుర్తించని ప్రభుత్వం..

నేడు కేటీఆర్ కార్యాలయం ముట్టడి

సిరిసిల్ల, సెప్టెంబర్ 22 : ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ వారి సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని, వీరి డిమాండ్లు పరిష్కరించకపోవడం శోచనీయమని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా రెండు రోజులు రిలే నిరాహార దీక్షల కార్యక్రమం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ.. 12 రోజులుగా సమ్మె చేస్తూ నిరసనలు కొనసాగిస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. గ్రామ గ్రామాన ఓటర్ల జాబితాతో పాటు ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి అంగన్వాడీ ఉద్యోగులు సర్వే చేసి ప్రభుత్వ పథకాలు విజయవంతం కావడానికి దోహద పడుతున్నా రన్నారు. అయినప్పటికీ సమ్మె పరిష్కరించడంలో ప్రభుత్వం మొండివైఖరి అవలంబిస్తున్నదన్నారు. సామాన్యులు చనిపోతే వారికి ఇన్సూరెన్స్ లు ఉన్నాయని, కానీ అంగన్వాడీ ఉద్యోగులు విధుల్లో చనిపోతే ఎలాంటి బీమా సౌకర్యం లేదన్నారు.

ఉదయ నిధి స్టాలిన్‌కు నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు..

ఢిల్లీ: 'సనాతన ధర్మ' పై చేసిన వ్యాఖ్యల రచ్చ ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. తాజాగా ఈ వివాదంలో సుప్రీంకోర్టు ఎంటరైంది. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు స్పందించింది. తమిళనాడు ప్రభుత్వానికి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్‌కు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ అనిరుద్ బోస్, జస్టిస్ బేల త్రివేది లతో కూడిన ధర్మాసనం.. ఎంపీ ఏ రాజా, ఎంపీ థోల్ తిరుమావళవన్, ఎంపీ తిరుసు వెంకటేశన్, తమిళనాడు డీజీపీ, గ్రేటర్ చెన్నై పోలీస్ కమిషన్, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి వీకే శేఖర్ బాబు, తమిళనాడు రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ పీటర్ ఆల్ఫోన్స్ లకు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను స్వీకరించేందుకు తొలుత విముఖత వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం.. హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌ను కోరింది. అక్కడ విచారణ జరుగుతుందని తెలిపింది.

భద్రతామండలి పని తీరును..

ప్రపంచ దేశాలు ప్రశ్నించాలి

భారత్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: ఉక్రెయిన్, రష్యా మధ్య మొదలైన యుద్ధం ఇంకా ముగిసిపోలేదు. ఇప్పటికీ ఎక్కడో ఓ చోట బాంబు దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ ఇరుదేశాల మధ్య ఈ యుద్ధం మొదలై ఏడాదిన్నర పూర్తైన కూడా ఇప్పటికీ ఈ సంక్షోభం కొలిక్కి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అయితే తాజాగా ఈ అంశంపై స్పందించిన భారత్ తన గళాన్ని గట్టిగా వినిపించింది. అంతర్జాతీయంగా శాంతి స్థాపన నెలకొల్పేందుకు కృషి చేయాల్సిన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి.. ఈ వివాదాన్ని పరిష్కరించే విషయంలో అసలు ఎందుకు సమర్థవంతంగా పని చేయడం లేదంటూ ప్రశ్నల వర్షం కురుపించింది. ఉక్రెయిన్, రష్యా మధ్య మొదలైన యుద్ధం ఇంకా ముగిసిపోలేదు. ఇప్పటికీ ఎక్కడో ఓ చోట బాంబు దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ ఇరుదేశాల మధ్య ఈ యుద్ధం మొదలై ఏడాదిన్నర పూర్తైన కూడా ఇప్పటికీ ఈ సంక్షోభం కొలిక్కి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అయితే తాజాగా ఈ అంశంపై స్పందించిన భారత్ తన గళాన్ని గట్టిగా వినిపించింది. అంతర్జాతీయంగా శాంతి స్థాపన నెలకొల్పేందుకు కృషి చేయాల్సిన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి.. ఈ వివాదాన్ని పరిష్కరించే విషయంలో అసలు ఎందుకు సమర్థవంతంగా పని చేయడం లేదంటూ ప్రశ్నల వర్షం కురుపించింది. తాజాగా ఐరాస భద్రతా మండలి సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసింది.

కెనడాతో వివాదం.. భారత్‌కు ప్రత్యేక మినహాయింపు ఏమీ లేదన్న అమెరికా



ఖలిస్తాన్ ఏర్పాటువాద నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత్ – కెనడా మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉందని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించిన విషయం తెలిసిందే. ఇది రెండు దేశాల మధ్య దౌత్య యుద్ధానికి దారితీసింది. ఆ తర్వాత దౌత్యవేత్తలను కెనడా బహిష్కరించింది. అయితే, దీనిపై భారత్ సైతం ఘాటుగానే స్పందించింది. కెనడా దౌత్యవేత్తను బహిష్కరించింది. వీసా సేవలను సైతం నిలిపివేసింది. కెనడాలో ఉన్న భారతీయులకు అప్రమత్తంగా ఉండాలంటూ అలెర్ట్ జారీ చేసింది. కాగా, రెండు దేశాల మధ్య నెలకొన్ని వివాదంపై తాజాగా అగ్రరాజ్యం అమెరికా స్పందించింది. రెండు దేశాలతోనూ తాము సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొంది. ఈ మేరకు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సల్లివన్ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. 'ఈ అంశంపై దౌత్యవేత్తలతో జరిగిన ప్రైవేటు సంభాషణల గురించి నేను మాట్లాడను. ఈ విషయంలో భారత్‌లో ఉన్న అత్యున్నత స్థాయి దౌత్యవేత్తలతో సంప్రదింపులు జరుపుతున్నాం. ఇక ముందు కూడా వారితో టచ్‌లో ఉంటాం' అని అన్నారు. ఇక ఇదే సమావేశంలో 'అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దౌత్యపరమైన వివాదంపై ప్రధాని మోదీతో మాట్లాడాలనుకుంటున్నారా..?' అని విలేకరులు ప్రశ్నించగా.. 'ఇది మాకు (అమెరికా) ఆందోళన కలిగించే విషయం. ఇది మేము తీవ్రంగా పరిగణించే అంశం. నిరంతరం దీనిపై సంప్రదింపులు చేస్తాం. ఈ విషయంలో భారత్‌కు 'ప్రత్యేక మినహాయింపు' ఏమీ లేదు' అని ఆయన పేర్కొన్నారు.

సిఐడి కస్టడికి బాబు..

రిమాండ్ పొడిగింపు

ఎసిబికోర్టు ఆదేశం

క్వాష్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయి జ్యూడిషియల్ రిమాండ్‌లో వున్న తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రెండు రోజుల పాటు సిఐడి కస్టడికి ఎసిబి కోర్టు అనుమతించింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని సిఐడి కోరగా రెండు రోజుల విచారణకు న్యాయమూర్తి అనుమతించారు. రాజమహేంద్రవరం జైలులోనే బాబును విచారించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విచారణ అధికారుల పేర్లు ఇవ్వాలని, న్యాయవాదుల సమక్షంలో విచారణ చేయాలని ఆదేశించారు. ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విచారణకు అనుమతించారు. విచారణ జరుపుతున్న విడియోలు, ఫోటోలు విడుదల చేయకూడదని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కస్టడి ముగిసిన తరువాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరు పరచాలని ఆదేశించారు. అంతకుముందు బాబు రిమాండ్‌ను రెండు రోజుల పాటు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడనుండటంతో కస్టడి పిటిషన్‌పై తీర్పును మధ్యాహ్నం 2.30 గంటలకు ఎసిబికోర్టు న్యాయమూర్తి వాయిదా వేశారు. మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో క్వాష్ పిటిషన్‌పై తీర్పును ప్రకటించిన హైకోర్టు న్యాయమూర్తి 'పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు' ఏకవాక్య తీర్పునిచ్చారు. అనంతరం కస్టడి పిటిషన్‌పై ఎసిబి కోర్టు తీర్పునిచ్చింది.

ఈ దశలో జోక్యం చేసుకోలేం : హైకోర్టు

చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టేస్తూ జస్టిస్ కె.శ్రీనివాస్‌రెడ్డి జారీ చేసిన తుది ఉత్తర్వులలో వివిధ అంశాలను పేర్కొన్నారు. భజనాల్ కేసు నుంచి నిహారిక ఇన్ఫ్రా కేసు వరకు సుప్రీం కోర్టు జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఈ దశలో పిటిషన్‌లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు. కేసు దర్యాప్తు దశలో ఉండగా మినీ ట్రయిల్ చేసేందుకు ఆస్కారం లేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు 2021 డిసెంబర్ 09న నమోదు అయ్యిందని, దర్యాప్తు సంస్థ 140 మంది సాక్షులకుపైగా సీఐడీ విచారణ చేసిందని, నాలుగు వేలకు పైగా పత్రాలను దర్యాప్తు సంస్థ సేకరించిందని, ఇలాంటి ప్రాథమిక దశలో కోర్టుల జోక్యానికి ఆస్కారం లేదన్నారు. నిధుల దుర్వినియోగం వ్యవహారం తేలాల్సివుందని, దర్యాప్తు జరుగుతోందని గుర్తు చేశారు.

2026 తర్వాతే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు..

కీలక ప్రకటన చేసిన మంత్రి ధర్మేంద్ర ప్రధాన్..



ఢిల్లీ: మాతృత్వం చేతిలో బాధ్యత ఉన్నప్పుడే దాని బాధ్యత మరింత పెరుగుతుందని అన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. నారీ శక్తి వందన్ చట్టం (మహిళా రిజర్వేషన్ బిల్లు) పార్లమెంటు, లోక్‌సభ, రాజ్యసభ ఉభయ సభలలో ఆమోదించబడింది. బుధవారం (సెప్టెంబర్ 20) లోక్‌సభలో మద్దతుగా 454 ఓట్లు రాగా, వ్యతిరేకంగా రెండు ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా, రాజ్యసభలో మొత్తం 214 మంది సభ్యులు బిల్లుకు మద్దతుగా ఓటు వేశారు. ఈ బిల్లు ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందనే దానిపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీనిపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తాజాగా శుక్రవారం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో తెలిపారు.. 2026 తర్వాత అమలులోకి రావచ్చని కేంద్ర మంత్రి అభిప్రాయ పడ్డారు. కొత్త పార్లమెంటు భవనంలో 'నారీ శక్తి బంధన్ చట్టం' ప్రవేశపెట్టినందుకు బిల్లుకు మద్దతు ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరికీ ప్రధాన్ కృతజ్ఞతలు తెలిపారు. భారత నాగరికతలో మహిళలకు రక్షణ, ప్రత్యేక హక్కులు, సాధికారత సుదీర్ఘ సంప్రదాయం ఉందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజా ప్రాతినిధ్యాన్ని కాపాడుకోవడం, మహిళలకు రాజకీయ హక్కు, బాధ్యత కల్పించడం చాలా రోజులుగా సమాజం ముందు ఉందన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. గత మూడు దశాబ్దాలుగా భారత పార్లమెంటు దీనిపై చర్చిస్తోంది.

దక్షిణ మధ్య రైల్వేలో రెండు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

ఢిల్లీ: ఈరోజు ప్రతినిధి: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సెప్టెంబర్ 24 2023 న కాచిగూడ యశ్వంత్పూర్ విజయవాడ – చెన్నై సెంట్రల్ మధ్య రెండు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లను వీడియో లింక్ ద్వారా జెండా ఊపి ప్రారంభించనున్నారు . గౌరవనీయులైన ప్రధాన మంత్రి దేశం అంతటా తొమ్మిది వందే భారత్ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలోని ఈ రెండు సర్వీసులతో సహా ప్రారంభిస్తారు . కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ %ఽ% ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి, శ్రీ అశ్విని వైష్ణవ్ , కేంద్ర రైల్వేలు, బొగ్గు మరియు గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ రావుసాహెబ్ దాదారావు పాటిల్ దన్వే మరియు కేంద్ర రైల్వేలు %ఽ% జౌళి శాఖ సహాయ మంత్రి శ్రీమతి దర్శన విక్రమ్ జర్దోష్ ఏకకాలం వర్చువల్ మోడ్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఏకకాలంలో జరగనున్న ఈ కార్యక్రమంలో గౌరవనీయ గవర్నర్, తెలంగాణ రాష్ట్రం. డా. తమిళిసై సౌందరరాజన్ , గౌరవ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం శ్రీ కె. చంద్రశేఖర్ రావు మరియు గౌరవనీయులైన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి, భారత ప్రభుత్వం శ్రీ జి. కిషన్ రెడ్డి వారు కూడా పాల్గొనే అవకాశం ఉంది. అదే విధముగా విజయవాడ రైల్వేస్టేషన్‌లో కూడా ఏకకాలంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు . ఈ కార్యక్రమంలో గౌరవనీయమైన గవర్నర్, ఆంధ్రప్రదేశ్ శ్రీ ఎ. అబ్దుల్ నజీర్ మరియు గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి కూడా పాల్గొనే అవకాశం ఉంది. భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో ఫరిధిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రైలు – వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఇప్పుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రసిద్ధ కేంద్రాలుగా ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లోని రెండు నగరాల మధ్య నడుస్తుంది. ఇది తెలంగాణ రాష్ట్రం నుండి మూడవ వందే భారత్ కాగా ఇది తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలను కలుపుతున్న మొదటిది . ఈ రైలు దేశీయంగా వినూత్నమైన ఫీచర్లు మరియు అత్యాధునిక సాంకేతికతతో రూపొందించబడింది. హైదరాబాద్ – బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలంగాణలోని మహబూబ్‌నగర్ ఆంధ్రప్రదేశ్‌లోని , కర్నూలు, అనంతపురం ధర్మవరం మీదుగా కాచిగూడ మరియు యశ్వంతపూర్ మధ్య నడపబడుతుంది . ఈ రైలులో 1 ఎగ్జిక్యూటివ్ క్లాస్ మరియు 7 చైర్ కార్ కోచ్‌లు 530 మంది ప్రయాణికుల సీటింగ్ సామర్థ్యంతో ఉంటాయి. ఈ రూట్‌లోని ఇతర రైళ్లతో పోల్చితే రెండు నగరాల మధ్య అతి తక్కువ ప్రయాణ సమయం ఉన్న అత్యంత వేగవంతమైన రైలు ఇదే. విజయవాడ – చెన్నై సెంట్రల్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు విజయవాడ మరియు తమిళనాడులోని చెన్నై సెంట్రల్ మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలి , ఒంగోలు , నెల్లూరు %ఽ% రేణిగుంట మీదుగా నడపబడుతుంది . ఈ రైలులో 1 ఎగ్జిక్యూటివ్ క్లాస్ మరియు 7 చైర్ కార్ కోచ్‌లు 530 మంది ప్రయాణికుల సీటింగ్ సామర్థ్యంతో ఉంటాయి. విజయవాడ మరియు చెన్నై మధ్య ఈ మార్గంలో ఇది మొదటి మరియు వేగవంతమైన రైలు.

కాంగ్రెస్ లోకి తుమ్మల అనుచరులు?

ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: ఖమ్మం జిల్లాలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఖమ్మం రాజకీయాల్లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనదైన ముద్ర వేశారు. కాంగ్రెస్ లో తుమ్మల చేరడంతో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారి పోతున్నాయి.

కాంగ్రెస్‌లోకి తుమ్మల
అనుచరులకు హింట్

పాలేరు టికెట్ ఆశిస్తూ తుమ్మల కాంగ్రెస్‌లో చేరగా.. ఆయనకు అధిష్ఠానం నుంచి హామీ కూడా వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. కాగా గతంలో ఆయనతో పాటే ఉన్న నేతలు కాంగ్రెస్‌లోకి వెళ్లాక కూడా తనతో పాటే పార్టీ మారేందుకు సిద్ధం మయ్యారు. ఈ క్రమంలో గతంలో ఆయనతో ఉన్న నేతలు బీఆర్ఎస్ కు బిగ్ ఝలక్ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు మూకుమ్మడిగా రాజీనామాలు చేసి సీఎం కేసీఆర్ ని హెచ్చరించారు. పాలేరు నియోజకవర్గంలోని.. నేలకొండపల్లి, కూసుమంచి, తిర్మాలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాలకు చెందిన నేతలు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మాజీ. తాజా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్స్, మాజీ పార్టీ మండలాధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ ప్రకటించారు. తుమ్మలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీలో చేరతామంటూ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం తుమ్మల వెంటే ఉంటామని మూకుమ్మడిగా ప్రకటించారు. పాలేరులో తుమ్మల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించారని, నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల బాగోగులు పట్టించుకుంటారని ఆనేతలు తెలిపారు. దీంతో ఒక్కసారిగా ఏర్పడిన పరిణామంతో బీఆర్ఎస్ క్యాడర్ అయోమయంలో పడిపోయింది..

రాజమండ్రి సెంట్రల్ జైలుకు శతాబ్దాల చరిత్ర

నాడు చెన్నారెడ్డి, నేడు చంద్రబాబు

దేశంలో నాలుగవ స్థానం

చెన్నారెడ్డిని ఈ జైలులో పెట్టారు

చంద్రబాబు రాకతో చర్చనీయాంశం



రాజమండ్రి సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో గల సెంట్రల్ జైలు ఇప్పుడు వార్తలకెక్కింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ జైలు చర్చనీయాశమైంది. ఇందుకు కారణం మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును స్కిల్ కేసులో అరెస్టు చేసి ఈ జైలుకు తరలించడమే. అసలు ఈ జైలుకు ఇంత ప్రాధాన్యత సంతరించుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. సువిశాలమైన విస్తీర్ణంలో కట్టుదిట్టమైన భద్రత కలిగిన ఈ సెంటర్ జైలు దేశంలోనే నాలుగో స్థానం లో ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో గల తీహార్ జైలు మొదటి స్థానంలో ఉంది. స్వాతంత్ర సమరం జరుగుతున్న సమయంలో ఆజాద్ చంద్రశేఖర్ వంటి మహోన్నత వ్యక్తులను బంధించిన అపకీర్తితోపాటు వందల మంది సమరయోధుల ఉసురు తీసిన చరిత్ర ఈ జైలుకే సొంతం. తెలుగు రాష్ట్రాల్లో ఉరిశిక్ష అమలు పరిచే ఏకైక అతిపెద్ద మృత్యు కారాగరంగా ఈ సెంటర్ జైలును పేర్కోవచ్చు.

శతాబ్దాల చరిత్ర..

రాజమండ్రి సెంట్రల్ జైలుకు శతాబ్దాల చరిత్ర ఉంది. పూర్వకాలంలో వచ్చి వారు వ్యాపార నిమిత్తం కోట నిర్మించుకున్నారని బ్రిటిష్ వారు దీనిని జైలుగా మార్చారని చెబుతారు. అయితే ఇది జైలుగా ఎప్పుడు ఏర్పాటైంది అనేది స్పష్టమైన ఆధారాలు లేవు. కొందరు 17వ శతాబ్దంలో ఏర్పాటయిందని మరికొందరు 18వ శతాబ్దంలో ఏర్పడిందని పేర్కొంటారు. కాని 1864 సంవత్సరం లో జిల్లా జైలుగా ఉంటూ 1890 లో సెంటర్ జైలు గా గుర్తింపు పొందిందనే ఆధారాలు ఉన్నాయి. 212 ఎకరాల విస్తీర్ణంలో ఈ జైలు ఉండగా అందులో 39.0 2 ఎకరాల్లో జైలు కట్టడాలు ఉన్నాయి. అత్యంత కట్టుదిట్టమైన భద్రతతో ఈ జైలును నిర్మించారు. 2015 సంవత్సరంలో కోట్లాది రూపాయల వ్యయంతో ఈ జైలును ఆధునీకరించారు. ఈ జైలులో సుమారు మూడు వేల మంది ఉండేందుకు సౌకర్యాలు ఉన్నాయి. ప్రస్తుతం 2045 మంది ఉన్నారు. అలాగే జైలు ఉద్యోగులు మరో రెండు వందల మంది ఉన్నారు. అయితే రాజమహేంద్రవరం నడిబొడ్డున ఉన్న ఈ జైలు ను వేరే ప్రాంతానికి తరలించే ప్రయత్నాలు చాలా జరిగినా కార్యరూపం దాల్చలేదు. ఈ జైలును జగ్గంపేట ప్రాతానికి తరలించి ఇక్కడ అందరికీ అందుబాటులో ఉండే విధంగా నన్నయ్య యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు జరిగాయి. ఇటీవల మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించారు. కాని కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం లేదు.

ఈ జైలులో 42 మందికి ఉరి.

మనకు స్వతంత్రం వచ్చినప్పుడు నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 450 మందికి వివిధ నేరాల్లో న్యాయస్థానాలు మరణశిక్ష విధించాయి. అయితే అప్పీలు చేసుకోవడంతోనూ, రాష్ట్రపతి క్షమాభిక్ష ద్వారాను 366 మందికి ఉరిశిక్ష రద్దు చేసి యావజ్జీవ శిక్షలు ఖరారు చేసారు. మిగిలిన 92 మందిని ఉరితీసారు. అప్పట్లో రాజమండ్రి జైలుతో పాటు విశాఖ, ముషీరాబాద్ జైల్లో కూడా ఉరి సదుపాయం ఉండేది. దీంతో విశాఖపట్నం జైల్లో 13 మందిని, ముషీరాబాద్ జైల్లో 32 మందిని, రాజమహేంద్రవరం జైల్లో 47 మందిని ఉరితీశారు. తర్వాత పరిణామాల్లో ముషీరాబాద్, విశాఖలలో ఉరి అమలు చేసే సదుపాయాన్ని రద్దు చేయడంతో రాజమహేంద్రవరం ఏకైక ఊరికంబంగా ఉండేది. ఈ జైలులో ఒకే సారి ఇద్దరని ఉరి తీసే సదుపాయం ఉంది. రాజమహేంద్రవరం జైలులో ఉరి తీసిన వివరాల్లోకెళ్తే 1948లో ఐదుగురిని, 1949లో ఇద్దరినీ, 1956లో ముగ్గరిని, 1957లో ఒకరిని, 1959 లో ఎనిమిది మందిని, 1961లో ఇద్దరినీ, 1962లో నలుగురిని,1963 లో ఏడుగురిని, 1964లో ఐదుగురిని, 1967లో ముగ్గరిని, 1958లో ఒకరిని, 1971లో ముగ్గరిని, 1972లో ఒకరిని, 1974లో ఒకరిని ఉరితీసారు. చివరగా 1976లో నంది కిష్టప్పను ఉరి తీశారు. ఆ తర్వాత ఈ సెంటర్ జైలులో ఊరికంబానికి వేలాడిన నేరస్థుడు ఎవరూ లేరు.

రెండు గంటల ముందు ఇద్దరకి ఉరి ఆగింది.

రాజమండ్రి జైలులో ఇద్దరికి ఉరి తీయడానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి. మరో రెండు గంటలలో వారికి ఉరి తీయాల్సి ఉంది. ఇంతలో రాష్టపతి క్షమాభిక్ష ఉత్తర్వులు వచ్చిన సంఘటన చాలా మందికి గుర్తుండే ఉంటుంది. 1993 మార్చి 8న చిలకలూరిపేట బస్సు దహనం కేసులో సుమారు 35 మంది సజీవ దహనం అయ్యారు. ఆ బస్సు దహనం హంతకులుగా సాతులూరి చలపతిరావు, గంటల విజయవర్ధన్ రావులకు ఉరిశిక్ష ఖరారైంది. 1995 నవంబర్ 6న వారిద్దరికి ఉరి తీయడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. చివరి నిమిషాల్లో రాష్ట్రపతి కె.ఆర్ నారాయణ క్షమాభిక్ష పెట్టిన ఉత్తర్వులు రావడంతో వారిద్దరూ ప్రాణాలు నిలిచాయి. అప్పుడు కూడా అనేకమంది జర్నలిస్టులు, కెమెరా మెన్లు(ఫిల్మ్ లు లోడ్ చేసుకుని) జైలు ముందు టెన్షన్ గా ఎదురు చూశారు.

జైలులో ఎన్నో ఉపాధి అవకాశాలు.

సువిశాలమైన ఈ కేంద్ర కారాగారంలో ఎన్నో ఉపాధి అవకాశాలు జైలు శాఖ కల్పిస్తుంది. శిక్షను అనుభవిస్తున్న ఖైదీలకు వారికున్న అనుభవం మేరకు వివిధ పనులను అప్పగిస్తారు. పండ్లతోటలు పెంపకంతో పాటు ఫర్నిచర్, దుస్తులు తయారీ వంటి పనులు అప్పగిస్తారు. పలు చేతివృత్తులకు సంబంధించిన శిక్షణ ఇస్తారు. అలాగే మానసిక ఉల్లాసానికి పలు రకాల క్రీడలు, యోగ వంటివి ఖైదీలకు అలవరిస్తారు. అంతే కాదు ఈ జైలు ద్వారానే చదువుకునే అవకాశం కూడా కల్పిస్తారు. ఈ జైలు నుండి శిక్షా కాలంలోనే వందలాది మంది డిగ్రీ పూర్తి చేశారంటే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు.

నాడు చెన్నారెడ్డి నేడు చంద్రబాబు నాయుడు.

రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు రిమాండ్ కు వెళ్లిన వారిలో అత్యంత ముఖ్యమైన వారిగా ప్రస్తుతం రిమాండులో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును పేర్కోవచ్చు. స్కిల్ కేసులో ఆయనను ఈనెల 16న అరెస్టు చేసి 17న రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వంటి ప్రముఖులు ఈ జైలుకు వచ్చారు. అయితే 1970వ దశకంలో మర్రి చెన్నారెడ్డి కూడా ఈ సెంట్రల్ జైలులో ఉన్నారు. అప్పుడు తెలంగాణ ఉద్యమ సందర్భంగా యువకుడైన చెన్నారెడ్డిని అరెస్ట్ చేసి ఈ జైలుకు తరలించారు. ఆ తర్వాత రోజుల్లో ఆయన మూడుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగాను, రాజస్థాన్ రాష్ట్ర గవర్నర్ పదవులను చేపట్టిన సంగతి తెలిసిందే. పుష్కరాలు సందర్భంగా వచ్చే భక్తులకు ఈ జైలును సందర్శించే అవకాశం ఇచ్చేవారు. అందువల్ల చాలా ఎలాంటి నేరాలు చేయక పోయినా ఈ జైలుకు వెళ్లి వచ్చారు.

తెలంగాణ ఆశ వర్కర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో డాక్టర్ కి వినతి పత్రం

పని భారం తగ్గించి రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్

వైరా డివిజన్ సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: ఆశ వర్కర్లకు పారిదోషికంగానూ 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి ఇతర సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సెప్టెంబర్ 25 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలియజేస్తూ సమ్మె నోటు అందించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాల మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుంచి పని చేస్తూ రాష్ట్రంలో సుమారు 25 వేల మంది ఆశ వర్కర్లు పనిచేస్తుండగా వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారు రిజిస్టర్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పని చేయడం బిపి నగర్ థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులకు గుర్తిస్తూ గ్రామాలలో తిరుగుతూ ప్రతి ఇంటిలో ఉన్న ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటూ సర్వీస్ చేస్తున్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మండలాలను ప్రజలు అందజేస్తున్నారు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ వీటితో పాటు గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు సేవలు అందినస్తా కరోనా మహమ్మారి కాలంలో కరోనా నియంత్రించడంలో ఆశ వర్కర్లు కీలక పాత్ర పోషించగా డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డు కూడా ప్రకటించారు ఎన్ని పనులు నిర్వహిసన్తా పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనాలు నిర్ణయించడం చేయకపోవడం వలన ఆశ వర్కర్లకు అన్యాయానికి గురవుతున్నారు. పారితోషకాలు లేని అనేక అదనపు పనులు ప్రభుత్వ ఆశలతో చేయుచున్నది.

ప్రతిరోజు ఉదయం 9:00 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సబ్ సెంటర్ బస్తి దవఖానాలో పని చేయాలని ఆశలకు ప్రభుత్వం చెబుతున్నది. ఒకవైపు పని భారం పెరిగి మరోపక్క నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాలంటుతుండగా వేతనాలు సరిపోక చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.

ఆశ వర్కర్ల డిమాండ్స్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకి ఇస్తున్న పారిదోషకాలను 18 వేలకు పెంచి ఫిక్స్డ్ వేతన నిర్ణయించాలి. ఆశలకు పిఎఫ్ ఎస్ఎస్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశలకు హెల్త్ కార్డ్స్ ప్రమాద భీమా సౌకర్యం కింద ఐదు లక్షలు ఇవ్వాలని ఆశలకు రిటైర్డ్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని సంక్షేమ పథకాలన్నీ వర్తింపచేయాలని ఏఎన్ఎం జిఎన్ఎం పోస్టులు ఆశాలకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలని పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయకూడదని, టీవీ లెప్ట్ రఫీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని లెఫ్రి సర్వే వస్తున్న ఇబ్బందులు పరిష్కరించి వాలంటీలను ఏర్పాటు చేయాలని ఆశలకు పని భారం తగ్గించి జాబ్ చార్జీలను విడుదల చేయాలని 2021 జులై నుండి డిసెంబర్ ఆరు నెలల పిఆర్సి ఏరియల్ వెంటనే చెల్లించాలని కేంద్రం చెల్లించిన కరోనా రిస్కు అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల డబ్బులను వెంటనే చెల్లించి 32 రకాల రిజిస్ట్రేషన్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేసి క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాలు పెండింగ్ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలని ఆశలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

భారత్ అధ్యక్షతతో అత్యంత శక్తియుత ప్రపంచ వేదికగా జి-20: అమితాబ్ కాంత్

G20
भारत 2023 INDIA

న్యూఢిల్లీ ఈరోజు ప్రతినిధి: ఇటీవల జి-20 శిఖరాగ్ర సదస్సు ముగిసిన నేపథ్యంలో భారతదేశం ఒక బలమైన బహుపాక్షిక సంధానకర్తగా నిరూపించుకుంది. సదస్సు తీర్మానానికి ఆమోదంలో భౌగోళిక-రాజకీయ అంశాలపై దేశాధినేతల ఏకాభిప్రాయం సాధించడమే ఇందుకు నిదర్శనమని జి-20 భారత షెర్పా అమితాబ్ కాంత్ వివరించారు. చెప్పారు. న్యూఢిల్లీలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ- "ఎలాంటి అభ్యంతరాలు, పరిమితులు, అధ్యక్ష వివరణ వంటి ఆటంకాలు లేకుండా 100 శాతం ఏకాభిప్రాయంతో తీర్మానానికి ఆమోదముద్ర పడటం బహుపాక్షిక వేదికల చరిత్రలోనే అపూర్వం" అని వ్యాఖ్యానించారు. దేశాధినేతల సదస్సులో జి-20 తీర్మానం ఆమోదం పొందడానికి ముందు దానిపై ఏకాభిప్రాయం సాధన కోసం భారత దౌత్యవేత్తల బృందం 200 గంటలకుపైగా నిర్విరామ చర్చల్లో మునిగితేలిందని కాంత్ వెల్లడించారు. ఈ ప్రక్రియను సమీక్షిస్తూ "మంత్రిమండలి స్థాయి సమావేశాల్లో ఎక్కడా ఏకాభిప్రాయం కుదరలేదు. అన్ని సందర్భాల్లోనూ సర్దుబాటు, దిద్దుబాటు సూచనలే వచ్చాయి. దీంతో న్యూఢిల్లీ సదస్సు అంతిమ ఫలితంపై అంతర్జాతీయ మీడియా ఆదిలో ఎన్నో సందేహాలు వెలిబుచ్చింది'' అని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో సంప్రదింపుల ప్రక్రియ గురించి భారత షెర్పా కాంత్ మాట్లాడుతూ- "న్యూఢిల్లీ నుంచి 60 కిలోమీటర్ల దూరంలోని మనేసర్‌లో ముమ్మర సంప్రదింపులు నడిచాయి. అయితే, జి-20లో భిన్నాభిప్రాయాలకు తావేలేదన్న మన గళాన్ని ఆదినుంచీ గట్టిగా వినిపిస్తూనే వచ్చాం" అని వెల్లడించారు. అంతిమంగా ఆమోదముద్ర పడే ముందువరకూ అనేక ఒడుదొడుకులు తప్పలేదని ఆయన చెప్పారు. రష్యాతోపాటు జి-7 కూటమిలోని పలు దేశాలు అనేక అంశాలను చేర్చాలని పట్టుబట్టడమే ఇందుకు కారణమన్నారు. అయినప్పటికీ "ఏకాభిప్రాయ సాధనలో బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా తదితర వర్ధమాన దేశాల షెర్పాలు భారతదేశానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచారు. అటుపైన సౌదీ అరేబియా, మెక్సికో, అర్జెంటీనా, తుర్కియే తదితర దేశాల షెర్పాలు కూడా గళం కలిపారు" అని ఆయన తెలిపారు.

సముద్రం గుట్టు విప్పనున్న మత్స్య 6000

న్యూఢిల్లీ సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: అంతరిక్ష రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్న భారత్ ఇప్పుడు మరో అద్భుతానికి శ్రీకారం చుడుతోంది. చంద్రయాన్ 3, ఆదిత్య ఎల్1తో అంతరిక్ష రంగంలో చెరగని ముద్ర వేసిన భారత్ ఇప్పుడు సముద్ర గర్భంలో అద్భుతాలు సృష్టించేందుకు సిద్ధమైంది. భారతదేశపు మొట్టమొదటి మానవ సహిత సబ్‌మెర్సిబుల్‌ను సముద్ర గర్భంలోకి పంపించేందుకు సిద్ధమవుతున్నారు. సముద్రాయాన్ ప్రాజెక్ట్ కింద నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ ఈ సబ్‌మిర్సిబుల్‌ను నిర్మిస్తోంది.'మత్స్య 6000' అని పిలిచే మొట్టమొదటి మానవసహిత సబ్ మెర్సిబుల్‌తో సముద్ర గర్భంలో ఉన్న వనరులను అధ్యయనం చేయనున్నారు. ఇందులో భాగంగా 6000 మీటర్ల లోతుకు ముగ్గురు వ్యక్తులు వెళ్లనున్నారు. ఈ విషయమై నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ డైరెక్టర్ ఆనంద్ రామదాస్ మాట్లాడుతూ.. సముద్ర వనరులను సమృద్ధిగా ఉపయోగించేకునేందుకు టెక్నాలజీని అభివృద్ధి చేయడమే ఈ మిషన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మత్య్స 6000 ముగ్గురిని సముద్ర గర్భంలో 6 కిలోమీటర్ల తోతుకు తీసుకెళ్తుంది. అంతరిక్షాన్ని జయించడం ఎంత కష్టమో, సముద్ర గర్భాన్ని జయించడం అంతే కష్టమని రామదాస్ అభిప్రాయపడ్డారు.సముద్ర గర్భంలో 6000 మీటర్ల లోతుకు సబ్‌మిర్సిబుల్ వెళ్తుందని, సముద్ర మట్టం కంటే లోపల 600 రెట్ల పీడనం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఉష్ణోగ్రత 2 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుందని రామదాస్ తెలిపారు. ఆయన ఇంకా మాట్లాడుతూ..మార్స్‌పై ఉన్న రోవర్‌ను భూమిపై నుంచి నియంత్రించవచ్చు. కానీ 20 మీటర్ల లోతున్న ఉన్న వాటిని నియంత్రించలేము. దీనికి కారణం విద్యుదయస్కాంత తరంగాలు ప్రయాణించలేవు. అంతలోతులో కమ్యునికేషన్ చేయడానికి వ్యవస్థ అందుబాటులో లేదు. కాబట్టి సముద్ర గర్భంలో సమాచారాన్ని సేకరించడానికి కచ్చితంగా మనుషులు ఉండాల్సిందే. ఇది కచ్చితంగా పెద్ద సవాల్' అని రామదాస్ చెప్పుకొచ్చారు.ఇక మత్స్య 6000లో ఎన్నో రకాల భద్రతా చర్యలు తీసుకున్నామని..ఎన్ ఐ ఓ టి శాస్త్రవేత్త సత్యనారయణ్ తెలిపారు. సముద్ర గర్భంలోకి వెళ్లే సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన తెలిపారు. 500 మీటర్ల లోతులో పరీక్ష చేయించుకున్న ఉక్కుతో చేసిన ప్రెజర్ హల్‌ను రూపొందించింది. లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్ ఎలా పనిచేస్తాయో తెలుసుకోవడానికి ఏడు మీటర్ల లోతులో మనుషులతో కూడా దీనిని పరీక్షించారన్నారు. 12 గంటల పాటు ఈ పరిశోధన కొనసాగుతుందని చెప్పుకొచ్చారు. నీటి ఒత్తిడిని తట్టుకొని నిలబడేందుకు మత్స్యా 6000ని టైటానియం మిశ్రమంతో రూపొందించినట్లు తెలిపారు. ఈ ప్రయోగం విజయవంతమైతే మానవ సహిత సబ్‌మెర్సిబుల్‌ను ప్రయోగించిన ఆరవ దేశంగా భారత్ నిలవనుంది. ఇప్పటి వరకు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, చైనాలు ఈ ఘనతను సాధించాయి.

అంజనీపుత్ర సేవలను ప్రశంసించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ సంతోష్.

మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 21 మంచిర్యాల జిల్లా అంజనీపుత్ర చైర్మన్ గుర్రాల శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రులకు 101 కిలోల లడ్డు కూపన్ జిల్లా కలెక్టర్ సంతోష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజనిపుత్ర సేవలను జిల్లా కలెక్టర్ సంతోష్ గారు అభినందించడం జరిగింది.

ఖమ్మంలో జరిగే డివైఎఫ్ఐ సెమినార్,జిల్లా క్రాసులను జయప్రదం చేయండి

వైరా డివిజన్ సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ)సెమినార్,ఖమ్మం జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 23 24 తారీకుల్లో ఖమ్మం మంచికంటి భవన్ లోజరుగుతున్నాయని,క్లాసుల ప్రారంభ సందర్భంగా 23వ తారీకు ఉదయం మంచిగంటి ఫంక్షన్ హాల్ లో మణిపూర్ మారణకాండ దేశ రాజకీయం ఒక చిత్రం అనే అంశం పైన సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఈ సెమినారును జయప్రదం చేయాలని డి.వై.యఫ్. ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్ పిలుపు. యువతకు పిలుపునిచ్చారు. స్థానిక కారేపల్లి, కామేపల్లి మండల కేంద్రంలో డివైఎఫ్ఐ సెమినార్ పోస్టర్,మండలల ముఖ్య కార్యకర్తల సమావేశంలో చింతల.రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23వ తారీకు ఉదయ%శీ% మంచి కంటి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు మణిపూర్ మారణకాండ దేశ రాజకీయ ముకచిత్రం అనే అంశం పైన సెమినార్ నిర్వహిస్తున్నట్లు, ఈ సెమినార్ ను ప్రధాన వక్తగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు గారు హాజరవుతున్నట్లు ఆయన సందర్భంగా తెలియజేశారు. లక్ష్మణరావు గారితో పాటుగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినే సుదర్శన్, బిగ్ టీవీ ఎడిటర్ ఇన్ చీఫ్ పీవీ శ్రీనివాసరావు వక్తలుగా హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సెమినార్కు అతిథులుగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావు, యు సి ఎస్ ఓ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిబండ్ల దీపక్, డివైఎఫ్ఐ నాయకత్వం హాజరవుతున్నారనీ,ఈ సెమినార్ జయప్రదం చేయవలసిందిగా ఆయన యువతీ యువకులకు పెద్దలకు అభ్యుదయ వాదులకు మేధావులకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో డి.వై.యఫ్.ఐ మండల నాయకులు నవీన్, జాషువా, సురేష్, హరీష్, నాగేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంథా జిల్లా క్లాసులును జయప్రదం చేయండి

వైరా డివిజన్ సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఖమ్మం జిల్లా క్లాసులు రేపు ఎల్లుండి 23 24 తేదీలలో కారేపల్లిలో నిర్వహిస్తున్నామని ఈ క్లాసులను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకేనేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కారేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న మత అసహనాల , కార్పొరేట్ దోపిడి నేపథ్యంలో ప్రజలను నిరంతరం జాగృత పరిచి పాసిజానికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా నిలబెట్టాల్సిన కర్తవ్యాన్ని కమ్యూనిస్టులపై ఉందని ఈ కర్తవ్యం నిర్వహణలో భాగంగా ప్రజాపంద జిల్లా క్లాసులు నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు ఈ క్లాసులను మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రారంభిస్తారని వివిధ అంశాలపై ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు కేచ్చల రంగయ్య రమేష్ పట్నాయక్ %+% వెంకటేశ్వర్లు ఆవుల అశోకులు బోధిస్తారని ఆయన తెలిపారు. ఈ క్లాసులను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని ఆయన కోరారు. అంగన్వాడీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని ఇది అన్యాయం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు గడిచిన పది రోజులుగా రోడ్లమీద ఉన్న కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడి సమ్మెకు ప్రజా పంథా అండగా ఉంటుందని ప్రజల్ని కూడా కదిలిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పత్రిక సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ నాయకులు గుమ్మడి సందీప్ రాకేష్ తేజానాయక్ వెంకటేశ్వర్లు సక్రు, లక్ష్మీనరసి పాపారావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ప్రధాన అనుచరుడు

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పసుపులేటి మోహన్ రావు నియామకం.

వైరా సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: ఈ నియమకానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వర, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ రావు, తెలంగాణ రాష్ట్ర రైతుబంధు కన్వీనర్ శాసన మండల సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కు కృతజ్ఞతలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

కెసిఆర్ సార్ మా మొర ఆలకించండి

అంగన్వాడి ఉద్యోగులు కొంగ జపం
అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు
చావా పద్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి.

మధిర సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా 11వ రోజు మధిర లోని ఎమ్మార్వో ఆఫీస్ మెయిన్ రోడ్డు నందు కెసిఆర్ సార్ మా మొర ఆలకించండి అంటూ కొంగ జపం కార్యక్రమాన్ని చేశారు.. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు చావా పద్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి వారు మాట్లాడుతూ :- అంగన్వాడి ఉద్యోగులు, ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అయినవారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేదని, కనీస వేతన చట్టం అమలు పరచడం లేదని, అదనపు పనికి వేతనం ఇవ్వటం లేదని పేర్కొన్నారు. అంగన్వాడి ఉద్యోగులను ఆయాలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, అదనపు, పనికి అదనపు వేతనం ఇవ్వాలని రాజకీయ ఒత్తిడి లను నివారించాలని, పని భారాన్ని తగ్గించాలని ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించాలని ఇప్పటివరకు తొమ్మిది రోజుల పాటు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి కళ్ళు లేవని ఆమె అన్నారు... సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, సిఐటియు మధిర టౌన్ కన్వీనర్ పడకంటి మురళి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ఆశీర్వాదం తీసుకున్న హర్నిత నాయక్

వైరా డివిజన్ సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఆజ్మీర వీరన్న కూతురు అజ్మీర హార్నిత నాయక్ పుట్టిన రోజు సందర్భంగా వైరా ఎమ్మెల్యే లావుడియ రాములు నాయక్ దంపతులు ఆశీర్వదించారు. అనంతరం కేకే కటింగ్ చేసి చిన్నారిని ఆశీర్వదించారు. హర్నిత రాముల నాయక్ ఆశీర్వాదం తీసుకోవడంతో ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు చల్లగా దీవించాలని ఆశీర్వదించారు. ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియ జీవన్ లాల్ ఫోన్లో విషెస్ చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారినీ యురారోగ్యాలతో ఉండాలన్నారు. మంచి చదువు చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ ,నాయకులు అజ్మీరా వీరన్న,మార్కెట్ డైరెక్టర్ నరేష్,కరణ్ సింగ్ తదతరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రీడ్జీ నందు ఉన్న సమస్యను పరిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత

సమాచార, పౌర సంబంధాల శాఖ
సమీక్ష సమావేశం

మధిర సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జి నందు వారం రోజులుగా జరుగుతున్న మిషన్ భగీరథ పనుల వాళ్ళ వాహనదారులు పాదచారులు పడుతున్న ఇబ్బంది వారి దృష్టికి రాగా అట్టి సమస్యకు స్పందించి సకాలంలో తగు చర్యలు తీసుకొని పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేయించడం జరిగినది. దీనికి సంబంధించిన వాటర్ వర్క్స్ ఇన్చార్జి కృష్ణ రెడ్డి కి వారి బృందానికి అభినందనలు తెలియజేశారు.



గణేష్ మండపాల్లో అన్నదానాలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి

ఖమ్మం సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. సంభాని నగర్, ముస్తఫానగర్, పంపింగ్ వెల్ రోడ్, మామిళ్లగూడెం, బి.కె. బజార్ తదితర ప్రాంతాల్లోని గణేష్ మండపాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలందరినీ సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకుని వేడుకున్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు దయాకర్ రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు.

ఈరోజు

సంపాదకీయం

శనివారం 23, సెప్టెంబరు 2023

పురుషాధిక్యరాజకీయం ఓడినట్టేనా?

అనితర సాధ్యుడు నరేంద్ర మోదీ. ఆయన ఉంటే ఏదీ అసంభవం కాదు (మోదీ హై తో మమ్ కిన్ హై). సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 'చరిత్రాత్మక' 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందింది. 'బిల్ హమారా హై' (మేము తీసుకువచ్చినదే ఆ బిల్లు) అని సోనియా గాంధీ వక్కాణించారు. చట్ట సభలలో మహిళలకు విధిగా 33 శాతం ప్రాతినిధ్యం కల్పించేందుకు దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన కృషిని ఆమె జ్ఞాపకం చేసుకున్నారు. ఒక మహత్కార్యానికి ఘనత తమదేనని చాటుకోవడం రాజకీయ స్పర్ధలో భాగమేనని మరి చెప్పనవసరం లేదు. అయితే సత్యాన్ని మనం విస్మరించకూడదు. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు ఆమోదం పొందడం వెనుక ఒక బలమైన కారణమున్నది. రాజకీయ జయాపజయాల నిర్ణేత మహిళా ఓటరు కావడమే అది. మహిళా ఓటర్లను ఉపేక్షించడమనేది ఇంకెంత మాత్రం సాధ్యంకాదు. ప్రతీ రాజకీయ పార్టీకి, ప్రతీ రాజకీయ నాయకుడికీ ఈ వాస్తవం బాగా తెలుసు. ఆమెను ఆకట్టుకున్నప్పుడే విజయం వరిస్తుందనేది రాజకీయుల సహేతుక ప్రగాఢ విశ్వాసం. అవును, నిశ్చితమైన ఒక మహిళా ఓటు బ్యాంకును కలిగి ఉండడమనేది ఏ రాజకీయ పార్టీకైనా ఒక మహా పెన్నిధి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి లోక్‌సభలో మెజారిటీ ఎప్పుడు లేదు కనుక? అయినా మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టి, ఆమోదం పొందేందుకు ఆయన ప్రభుత్వం తొమ్మిదేళ్లు ఆగింది! ఈ లోగా తమ పార్టీ భావజాల అంశాలకే అధిక ప్రాధాన్యమిచ్చింది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం, అధికరణ 370 రద్దు మొదలైన వాటికి ఇచ్చిన ప్రాధాన్యం అంతా ఇంతాకాదు. మరి ఇప్పుడు కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికల జరగనున్న నేపథ్యంలో 'నారీ శక్తి' కేతనం ఎగురవేసిన రాజకీయ దురంధరుడిగా ప్రజల ముందుకు వెళ్లేందుకు మోదీ ఆరాటపడ్డారు. ఆయన ఆరాటం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించింది. అయినా మహిళలకు అండగా ఉండడంలో మోదీ సర్కార్ పులు కడిగిన ముత్యమేమీ కాదు. రెజ్లర్స్ సంఘం అధ్యక్షుడు, బీజేపీ ఎంపి అయిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తమను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఒలింపిక్ పతకాల విజేతలు అయిన యువ మల్లయోధురాళ్లు ఎంతగా మొత్తుకున్నప్పటికీ మోదీ ప్రభుత్వం మౌనంగా ఉండిపోలేదూ? కారణమేమిటి? యూపీలో మరిన్ని సీట్లు సాధించుకోవడానికి బ్రిజ్ భూషణ్ మద్దతు తప్పనిసరి అవడం వల్లే బీజేపీ నేతలు మౌనంగా ఉండిపోయారు. ఆడపడుచుల గౌరవం ఏమయినట్లు? చెప్పవచ్చిన దేమిటంటే 2024 సార్వత్రిక సమరంలో తిరుగులేని విజయం సాధించుకునేందుకై మహిళా ఓటు బ్యాంకు నుంచి గరిష్ఠ స్థాయిలో ప్రయోజనం పొందడమే మహిళా రిజర్వేషన్ బిల్లు పరమార్థం సుమా! కేంద్రంలో ఒక సంకీర్ణ ప్రభుత్వ సారథిగా కాంగ్రెస్ పార్టీ సై?తం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నది. 2010లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం లోక్‌సభలో విఫలమయింది. హిందీ రాష్ట్రాలకు చెందిన మిత్ర పక్షాల నాయకులు మహిళా రిజర్వేషన్లపై తీవ్ర అభ్యంతరాలు తెలుపడమే ఆ వైఫల్యానికి కారణమని మరి చెప్పనవసరం లేదు. పార్లమెంటు ఉభయ సభలలోనూ సంఖ్యాబలాన్ని గణనీయంగా కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి మహిళా ఓటర్ మద్దతు మునుపెన్నడూ లేని విధంగా చాలా చాలా అవసరం మరి.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకురాలు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవిత విషయాన్నే తీసుకోండి. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయమై ఆందోళనలో ఆమె అగ్రగామిగా ఉన్నారు. ఈ సంవత్సరాంతంలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో 115 స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల జాబితాను బీఆర్ఎస్ విడుదల చేసింది. ఆ 115 మందిలో కేవలం ఏడుగురు మాత్రమే మహిళలు. చట్టసభలలో మహిళలకు మరింత ప్రాతినిధ్యం కల్పించడం పట్ల కవిత, బీఆర్ఎస్‌కు అంత నిబద్ధత ఉంటే మహిళలకు తమ పార్టీ టిక్కెట్లు మరిన్ని ఎందుకు కేటాయించలేదు?నిజానికి బిజూ జనతా దళ్ (బీజేడీ), తృణమూల్ కాంగ్రెస్ (టీఎమ్‌సి) మినహా మరే పార్టీ కూడా మహిళా రిజర్వేషన్లను అమలుపరచడంలో చిత్తశుద్ధి చూపడం లేదు. ఒడిషాలోని 21 లోక్‌సభ స్థానాలలో మూడో వంతు సీట్లను 2019లో మహిళలకే బీజేడీ కేటాయించింది. 33 శాతం లక్ష్యాన్ని నెరవేర్చింది. పశ్చిమ బెంగాల్‌లోని 42 లోక్‌సభ స్థానాలలో 17ను 2019లో మహిళలకే టిఎమ్‌సి కేటాయించింది. అంటే 41శాతం సీట్లు మహిళలకు దక్కాయి. అలాగే 2021 అసెంబ్లీ ఎన్నికలలో సైతం టిఎమ్‌సి తరఫున 50 మంది మహిళలు పోటీ చేశారు.మరి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం, బీజేపీ దశాబ్దాలుగా అధికారంలో ఉన్న గుజరాత్ విషయాన్ని చూద్దాం. ఆ రాష్ట్ర శాసనసభలో 182 స్థానాలు ఉన్నాయి. గత ఏడాది జరిగిన ఆ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ కేవలం 18 మంది మహిళలకు మాత్రమే టిక్కెట్లు ఇచ్చింది! ప్రియాంక గాంధీ నాయకత్వం విషయమై కాంగ్రెస్ పార్టీ 'లడ్కీ హూన్, లడ్కీ శక్తి హూన్' (నేను ఒక మహిళను, నేను పోరాడగలను) అనే నినాదాన్ని ఇచ్చింది. గత ఏడాది ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రియాంక సారథ్యం వహించారు. ఆమె నేతృత్వంలో యూపీలో మహిళలకు 40 శాతం టిక్కెట్లు కేటాయించిన కాంగ్రెస్ ఈ ఏడాది కర్ణాటక శాసనసభ ఎన్నికలలో పోటీ చేసేందుకు కేవలం 11 మంది మహిళలకు మాత్రమే టిక్కెట్లు ఇచ్చింది. ఈ వాస్తవాల దృష్ట్యా 'నారీశక్తి' గురించి మన రాజకీయ నాయకుల గంభీరోపన్యాసాలలో చిత్తశుద్ధిలేదని స్పష్టంగా చెప్పవచ్చు. తక్షణ రాజకీయ ప్రయోజనాల కోసవే మహిళా ఓటరుకు అన్ని రాజకీయు పక్షాలు ప్రాధాన్యమిస్తున్నాయనడం సత్యదూరం కాదు.మహిళా ఓటర్లు 1952లో 46 శాతం నుంచి 2019లో 67 శాతానికి పెరిగారు. భారతదేశ ఎన్నికల రాజకీయాలలో కొట్టవచ్చినట్టు కన్పించే మార్పు ఇది. ఓటు ఏ పార్టీకి వేయాలనే నిర్ణయాన్ని సొంతంగా తీసుకొంటున్న మహిళల సంఖ్య కూడా గణనీయంగా పెరగనున్నది. దీంతో రాజకీయ పార్టీలు తమ ఎన్నికల వ్యూహాలను ఎప్పటికప్పుడు పునః రూపొందించుకోవడం అనివార్యమవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తోన్న వివిధ సంక్షేమ పథకాల ప్రధాన లబ్ధిదారులు మహిళలే కావడం గమనార్హం. మధ్యప్రదేశ్‌లో బీజేపీ, కర్ణాటకలో కాంగ్రెస్, పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీతో సహా ప్రతీ రాజకీయ పక్షమూ మహిళా ఓటర్లకు ప్రత్యక్ష నగదు బదిలీ లబ్ధిని సమకూర్చుతోంది. తమిళనాడులో దివంగత ముఖ్యమంత్రి జయలలిత అనుసరించిన మహిళా కేంద్రిత రాజకీయ వ్యూహాన్ని ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రతీ రాష్ట్రంలోనూ అనుసరిస్తున్నారు.అయితే వాస్తవాలు విచిత్రంగా ఉండడం కద్దు. మహిళా ఓటరు మద్దతు సాధించుకునేందుకు ప్రతీ రాజకీయ పక్షమూ మున్నెన్నడూ లేని విధంగా పోటీ పడుతున్న ప్రస్తుత తరుణంలోనే కార్మిక జనాభాలో మహిళల శాతం తగ్గుతోందని ప్రామాణిక సమాచారం సూచిస్తోంది. కార్మిక శ్రేణులలో పని నైపుణ్యాలు ఉన్న స్త్రీలు కేవలం 19.2 శాతం మంది మాత్రమే ఉండగా పురుషులు 70.1 శాతం మంది ఉన్నారు. కార్మిక జనాభాలో ఈ జెండర్ తారతమ్యత 50 శాతానికి పైగా ఉండడం ఆందోళన కలిగించే విషయమే. మహిళా ఓటర్లకు పాలక పక్షాలు ధన సహాయం అందించడమనేది సమాజంలో నిజమైన జెండర్ సమానత్వాన్ని సృష్టించేందుకు తోడ్పడే మార్గం కానేకాదు.

'కటాఫ్' కల్లోలం!

పీజీవైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం విస్మయాన్ని కలిగిస్తోంది. నీట్ పీజీ–2023 కౌన్సిలింగ్ అర్హత కటాఫ్‌ను పూర్తిగా సున్నా చేయడం ద్వారా ఈ పరీక్షకు ఉన్న విలువను ప్రభుత్వం పరోక్షంగా సున్నా చేసింది. అన్ని విభాగాల్లోనూ సీట్లభర్తీకి ఇప్పుడు సున్నా మార్కులే అర్హత. నెగటివ్ మార్కులు వచ్చినా కౌన్సిలింగ్‌లో పోటీపడగలిగే అర్హత అభ్యర్థికి దక్కడం చరిత్రలో ఇదే తొలిసారి. సున్నా మార్కులు వచ్చినవారికి కూడా పీజీ సీటు వస్తుందని ఎవరూ అనడం లేదు కానీ, ఏ ఒక్క విభాగం లోనూ, ఒక్క ఖాళీ సీటును కూడా వదిలి పెట్టకూడదన్న పేరిట తీసుకున్న ఈ నిర్ణయం పరీక్ష ప్రతిష్ఠను కచ్చితంగా దిగజార్చుతుంది. ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లబ్ధిచేకూర్చేందుకే ఈ నిర్ణయం జరిగిందన్న వాదన ఏ మాత్రం కాదనలేనిది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వంటవి వారం క్రితం కేంద్రానికి లేఖలు రాసిన నేపథ్యంలో ఈ నిర్ణయం జరిగింది. ఇప్పటి వరకూ వివిధ రిజర్వుడు కేటగిరీలవారికి 40, జనరల్ కేటగిరీకి 50 పర్సంటైల్ కటాఫ్‌గా ఉన్న నేపథ్యంలో, గరిష్ఠంగా ఓ ముప్పైశాతం కటాఫ్ తగ్గిస్తే అన్ని విభాగాల్లోనూ సీట్లు నిండుతాయని, కరోనా కాలంలో కష్టపడిన వైద్యవిద్యార్థులకు మేలు చేకూర్చినట్టు అవుతుందని, ఉన్నత చదువుకోసం విదేశాలకు పోకుండా దేశంలోనే ఉంచినట్టు అవుతుందని అవి విన్నవించుకున్న నేపథ్యంలో ప్రభుత్వం మరింత ఉదారంగా వాటి కోరిక తీర్చింది. కటాఫ్‌ను సున్నా చేయడమంటే పీజీసీటుకోసం పోటీపడుతున్న విద్యార్థులు కేవలం పరీక్షకు హాజరైతే చాలునని, ఒక్క ప్రశ్నకు జవాబు రాయని, రాయలేనివారు కూడా కౌన్సిలింగ్ అర్హత సాధించారని ప్రభుత్వం చెబుతున్నట్టు. దేశంలో వైద్యవిద్యకు మిగిలిన ఆ కాస్త విలువ, గౌరవాన్ని కూడా దిగజార్చి, నేరుగా సీట్లను అమ్మకానికి పెట్టేసిన దుస్థితి ఇదని చాలామంది విమర్శిస్తున్నారు. అర్హత విషయంలో మౌలికమైన మినహాయింపే తప్ప, మిగతా నిబంధనల్లో ఏ మార్పులూ లేవన్నమాట నిజమే కానీ, ఏ ప్రాతిపదిక మీద ఈ నిర్ణయానికి తాను వచ్చిందీ, అందులో హేతుబద్ధత ఏమిటన్నది ప్రభుత్వం చెప్పడం లేదు. ఇప్పటికే ప్రభుత్వ కాలేజీల్లో అన్ని విభాగాల్లోనూ సీట్లన్నీ నిండిన నేపథ్యంలో, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఇబ్బడిముబ్బడిగా మిగిలిపోయిన సీట్లను, ప్రధానంగా ఎన్ఆర్ఐ కోటా సీట్లను స్వేచ్ఛగా నింపుకోవడానికే ఈ నిర్ణయం అన్నది విమర్శ. నిజానికి సీట్లు భర్తీకాకుండా ఉండిపోవడానికి అర్హులైన విద్యార్థులు లేకపోవడం కారణం కాదు. అర్హత ఉన్నా కోట్లుపోసి కొనుక్కోగలిగే శక్తి లేకే వాటి జోలికి విద్యార్థులు పోవడం లేదు. ఇప్పుడు సున్నా కటాఫ్‌తో సీట్లు కొనుక్కోగలిగేవారిని తెచ్చి కూచోబెట్టగలిగే అవకాశం ప్రైవేటు కాలేజీలకు దక్కుతోంది. ఒక విధంగా ఇది ప్రభుత్వమే ధనికులకు ప్రత్యేకంగా కల్పించిన రిజర్వేషన్. 'నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్'లో 'ఎలిజిబిలిటీ'ని సున్నా చేసిన తరువాత, అసలు పరీక్ష నిర్వహించడం ఎందుకు? అన్న ప్రశ్న సముచితమైనది. ప్రతిభను, అర్హతలను ఇలా సున్నా చేసిన తరువాత, వైద్యసంఘాలు సైతం ఇటువంటి నిర్ణయాలను కోరుతున్నప్పుడు ఇక వైద్యవిద్యకు విలువ ఏముంటుంది? ఆయా విభాగాల్లో డిమాండ్‌ను బట్టి, భర్తీ కాకుండా అధికసీట్లు మిగిలిపోతున్న సందర్భాలను బట్టి అర్హతను కొద్దిగా సవరించడం అన్నది గతంలోనూ ఉన్నది కానీ, ఏకంగా దాని అవసరమే లేకుండా చేయడం ఇప్పుడే జరిగింది. పీజీ ప్రవేశపరీక్షలో అర్హత సాధించాలని, అత్యధికంగా స్కోరు చేయాలని కష్టపడి చదివిన విద్యార్థినీ విద్యార్థులకు ఇది తప్పుడు సందేశం ఇవ్వకుండా ఉంటుందా? దేశవ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలున్న ఒక పరీక్ష నిర్వహణ ద్వారా ప్రతిభగలవారిని ఎంపికచేసి, వారిని స్పెషలిస్టులుగా తీర్చిదిద్ది, ఆరోగ్యరంగంలో మంచి ప్రమాణాలు నెలకొల్పవలసిన పాలకులు, కేవలం సీట్ల భర్తీ లక్ష్యంగా ఇటువంటి నిర్ణయాలు చేయడం సముచితం కాదు. విదేశాల్లో వైద్యవిద్య చదివి వచ్చిన విద్యార్థి నీవిద్యార్థులకు మళ్ళీ అర్హతపరీక్ష పెడుతున్నది మన ప్రభుత్వం. అత్యంత కఠినంగా ఉండే ఈ ఎఫ్ఎంజీఈ పరీక్షలో యాభైశాతం మార్కులు కటాఫ్‌గా ఉంటే, దేశంలో చదువుకున్నవారికి మాత్రం అర్హతను సున్నా చేశాం. మెడికల్ పీజీ సీట్లభర్తీ ప్రక్రియ తుదిదశకు చేరుకున్న దశలో ప్రభుత్వం తీసుకున్న ఈ హఠాత్ నిర్ణయం విద్యార్థినీ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు కారణం కావడమే కాక, యావత్ ప్రక్రియను న్యాయస్థానాల సుదీర్ఘవిచారణ లోకి నెట్టేసే ప్రమాదం ఉన్నది.

పండుగలు, ఉత్సవాలు - యువత

సరళీకరణ విధానాల వల్ల సమిష్టి జీవనం నుండి ఒంటరైపోయి, అన్నీ ఉన్నా ఏమీ లేని వైరాగ్యజీవనం నుండి తమకు తాము బయటపడడానికి యువత పడుతున్న ఘర్షణలో భాగంగా జరుగుతున్న సామూహిక, సామాజిక ఉత్సవాల్లోకి..మతతత్వం, వినిమయతత్వం జొరబడుతున్నాయి. వినాయకచవితి ఉత్సవాల్లో ప్రజల డబ్బుతో, వారి భాగస్వామ్యంతో నిర్వహించుకునే మండపాలను తమ మతోన్మాద ఎజెండాకు అనుగుణంగా ఏర్పాటు చేయించడం, అక్కడ మత జెండాలు పెట్టడం, యువత తలలకు రిబ్బన్లు పెట్టించడం, రెచ్చగొట్టే నినాదాలను ఇవ్వడం, భక్తిపేరుతో ద్వేషాన్ని నూరిపోయడం జరుగుతున్నది. వీటిపట్ల విజ్ఞులైన యువత అప్రమత్తంగా ఉండాలి. తాము కోరుకుంటున్న సామూహిక నవజీవన బృందావనానికి చీడపురుగుల లాంటి వారిని ఏరివేయాలి.సామాజిక ఉత్సవాలు, పండుగల్లో యువత, పిల్లలు పాల్గొనడం ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. వినాయకచవితి, సంక్రాంతి, పీర్ల పండుగ లాంటి ప్రజల భాగస్వామ్యంతో జరిగే పండుగలు, ప్రార్థనమందిరాలు నిర్వహించే మత కార్యక్రమాలు, స్కూళ్లు, కాలేజీలు, అపార్ట్‌మెంట్లలో జరుపుకునే సామూహిక ఉత్సవాలు, బంధువులు, కుటుంబ సభ్యులు జరుపుకునే వేడుకల్లో అనేక కొత్త ధోరణులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వీటిని చూసి 'ఇది ఏమి వింతమ్మా! మా కాలం ఇలా లేదని' నిష్టూరంగా మాట్లాడే పాతకాలం పెద్దలు, 'ఇదే ఇప్పటి ట్రెండ్' అని సమర్థించుకుంటున్న యువత మనకు కనిపిస్తుంటారు. ఇటీవలి కాలంలో ఇలాంటి ఉత్సవాల్లో యువతీయువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో చొరవతో పాల్గొనడమేకాక, వారి కుటుంబ సభ్యులు కూడా ఆశ్చర్యపోయే రీతిలో వీరు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఇది ఆహ్వానించదగ్గ పరిణామం. 'మనిషి అన్నవాడు మాయమవుతున్నాడు' అని ఆవేదన చెందుతున్న పరిస్థితుల్లో ఈ రకమైన సామాజిక సంబంధాల్లోకి యువత వస్తుండడం మంచి పరిణామం. అయితే ఇక్కడే రెండు ప్రమాదాలు పొంచి వున్నాయి. తమ స్వంత చొరవతో ప్రజలు నిర్వహించుకునే పండుగలు, ఉత్సవాల్లోకి కొందరు మతతత్వవాదులు చేరి వాటిలో మతోన్మాదాన్ని ఎక్కించే ప్రయత్నాలు ఒకవైపు చేస్తుండగా, మరోవైపు ఈ చదువుల్లో వచ్చిన మార్పులు

ఏ కాలంలోనైనా సామూహిక పండుగలు, ఉత్సవాల్లో యువత చురుకుగా పాల్గొంటారు. అయితే గత 30 సంవత్సరాలుగా దేశంలో అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు యువత జీవన పద్ధతుల్లో పెద్ద మార్పులు తెచ్చాయి. అప్పటి వరకు దేశ యువతలో అత్యధిక మంది గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్నారు. అక్షరాలు తెలుసుకునే కనీస చదువు వుంటే చాలనే భావన తల్లిదండ్రుల్లో వుండేది. అందుకని ఉన్నత పాఠశాలకు మించి చదివిన వారు గ్రామాల్లో అతి తక్కువగా వుండేవారు. గ్రామాల్లో జరిగే అన్ని రకాల ఉత్సవాలు, పండుగల ఏర్పాట్లు ప్రధానంగా గ్రామ పెద్దలు చేసేవారు, వీటి నిర్వహణలో యువకులు పాల్గొనేవారు. ఈ ఉత్సవాలను మహిళలు ఉత్సాహంతో తిలకించేవారు. తర్వాతి కాలంలో చదువుల్లో వచ్చిన మార్పులు గ్రామీణ, పట్టణ జీవితాలను మార్చివేశాయి. ప్రపంచంలో ఉత్పత్తి రంగం స్థంభించి, సేవారంగం విస్తరించడంతో అందులో పని చేయడానికి అవసరమైన నిపుణుల తయారీకి గిరాకీ పెరిగింది. అందుకనే మన రాష్ట్రంలో ఇబ్బడిముబ్బడిగా ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. ఈ కోర్సులు చదివితే విదేశాలకు వెళ్లి డాలర్లు తేవచ్చునే ప్రచారం మారుమూల గ్రామాల్లోకి కూడా చేరింది. ఇంజనీరింగ్ కోర్సులకు కృతిమ డిమాండ్ పెరిగింది. దేశంలో 2006–07లో 1151 ఇంజనీరింగ్ కాలేజీలు వుండగా, 2014–15 నాటికి 3345కు పెరిగాయి. అందులో మన రాష్ట్రంలోనే 700 కాలేజీలు వచ్చాయి. ఈ సంవత్సరం 1,49,154 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుతున్నారు. కేవలం ఇంజనీరింగే కాదు ఇంటర్, డిగ్రీ ఇలాంటి అనేక రకాల కోర్సులు వచ్చాయి. వీటి వల్ల కొద్దిమందికి కొత్త ఉపాధి అవకాశాలు వచ్చాయి. చూస్తుండగానే గ్రామాల్లో కొన్ని ఇళ్ల ముందుకు కొత్త కార్లు, ఇంట్లోకి కొత్త ఫర్నిచర్, కొత్తకొత్త వస్తువులు, రకరకాల దుస్తులు, కొత్త అలవాట్లు పెరిగాయి. ఇది మరింతగా కొత్త చదువుల వైపు ప్రజలను తరిమింది. తల్లిదండ్రుల ఆర్థికశక్తితో, పిల్లల శక్తిసామర్థ్యాలతో సంబంధం లేకుండా చదువులు కొనే సంస్కృతిని పెంచింది. చిన్నవయసు పిల్లలను ప్రైవేట్ లేదా కార్పొరేట్ స్కూళ్లు, హాస్టళ్లలో వేయడం పెరిగింది. ఇంటర్ చదువంటే నారాయణ, చైతన్య అనేట్లుగా పరిస్థితి మారింది. పండుగలు, ఉత్సవాలు, పెళ్ళిళ్లు, చావులు ఏదైనా సరే చదువు తర్వాతే అనే వింత మనస్తత్వం పెరిగింది. ఈ క్రమంలో పిల్లలు సామూహిక, సామాజిక కార్యక్రమాలకు పూర్తిగా దూరమయ్యారు. తమ చేతిలో ప్రపంచాన్ని చూడగలిగే సెల్‌ఫోన్, ఇంటర్నెట్, ల్యాప్‌టాప్ లాంటి అనేక పరికరాలు, మంచి వేతనాలు వున్నాయి. కాని తాము ఉత్సాహంగా పాల్గొనే కార్యక్రమాలు కరువయ్యాయి. మనుషులతో కలిసి జీవించే రోజులు కుదించుకుపోయాయి. 'జగమంత కుటుంబం నాది... ఏకాకి జీవితం నాది'గా మారింది.

యువత ఎందుకు ఆకర్షితులవుతున్నారు ?

ఈ నేపథ్యంలో యువత ఎక్కువగా మాస్ ఫెస్టివల్స్, ఉత్సవాల పట్ల ఆకర్షించబడడానికి అనేక కారణాలు ఉన్నాయి. సంక్రాంతి, వినాయకచవితి, పీర్ల పండుగ లాంటి సాంస్కృతిక వారసత్వ పండుగల్లో సమూహాలుగా పాల్గొనే అంశం యువతను ఆకర్షిస్తుంది. ఈ పండుగల సందర్భంగా జరిగే సామూహిక అంశాల్లో యువతదే ప్రధాన పాత్ర. వినాయకచవితి, పీర్ల పండుగల్లో నిర్వహణ కమిటీలుగా ఏర్పడడం, విరాళాలు వసూలు చేయడం, సమిష్టిగా నిర్ణయించుకోవడం, వ్యక్తిగతంగా పని చేయడం, కార్యక్రమాల నిర్వహణ పర్యవేక్షణ, కార్యక్రమానంతరం సమీక్షించుకోవడం జరుగుతుంది. ఇది ఏదో సంఘటిత సంస్థ నిర్ణయించుకున్న క్రమపద్ధతి లాగా అమలవుతుంటాయి. వాస్తవంగా ఇది తరతరాల నాటి సామూహిక సహ జీవన విధానం. ఈ పండుగలు, ఉత్సవాల సందర్భంగా వినూత్నంగా వేదికలు (మండపాలు), కొత్త సంప్రదాయాలు, కళారూపాలు, సంగీతనృత్యాలు మరియు వంటకాల ఏర్పాటుకు, ఆనందంగా పాల్గొనడానికి యువత వీటిని వేదికలుగా చూస్తున్నారు. తమ లాంటి అభిరుచులు కలిగిన వారితో బృందాలుగా ఏర్పడడానికి, కొత్త సంబంధాలు పెంచుకోవడానికి, కొత్త అనుభవాలను పొందడానికి ఇవి తోడ్పడుతున్నాయి. వ్యక్తిగతంగా ఎంత మంచి ఆర్థిక స్థాయిలో వున్నా సమూహంలో పాల్గొని సంతృప్తి పొందడం అంత సులభం కాదు. ఏ పరిస్థితుల నుండి వారు దూరమయ్యారో ఆ పరిస్థితులను కొద్దిరోజుల పాటైనా ఇక్కడ పొందగలుగుతున్నారు. తమ లోని సృజనాత్మకతను ప్రదర్శించుకునేందుకు ఇవి సరైన వేదికలు. చదువులు, ఉద్యోగాల ఒత్తిళ్ళతో తమలోని అనేక నైపుణ్యాలను అనేక సంవత్సరాలుగా అణచుకోవాల్సిన పరిస్థితి. దాంతో డిజైనింగ్, ఫ్యాషన్, కళ, సంగీతం, నృత్యం లాంటి అంశాల్లో తమలో దాగివున్న ప్రతిభను స్వేచ్ఛగా ప్రదర్శించుకునేందుకు ఇక్కడ పోటీలు పడుతున్నారు. పీర్ల పండుగల్లో నిప్పుల గుండం దగ్గర చేసే అలాయి (చిందు) సందర్భంగా కొద్దిమంది యువకులు ఒకేతరహా డ్రస్సులు, గొడుగులు, చేతిలో ధరించే పరికరాలతో పాల్గొంటుండడాన్ని మనం చూస్తున్నాము. అనే శతాబ్దాలుగా చిందు వేసే ఆచారం వున్నప్పటికీ ఇలాంటి ప్రత్యేక ఆకర్షణలు లేవు. ఎక్కడెక్కడో వున్న యువత సెల్‌ఫోన్ నెట్‌వర్కు ద్వారా ముందుగా సన్నాహాలు చేసుకొని పండుగ సందర్భంగా గ్రామాలకు, పట్టణాలకు రావడం వాటిని ప్రదర్శించడం జరుగుతున్నది. గతంలో పీర్ల పండుగలో మగవారు మాత్రమే అలాయి ఆడేవారు, ఇప్పుడు అమ్మాయిలు కూడా పెద్ద సంఖ్యలో ఆడుతున్నారు.వినాయక చవితి సందర్భంగా కూడా ఇలాంటి అంశాలు అనేకం ఉన్నాయి. మండపాల దగ్గర నిర్వాహకులంతా ఒకే డ్రస్సుతో వుండడం, రోజుకో రకం సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, మిమిక్రీలు, అభినయాలు, డి.జె సంగీత వాద్యాల పట్ల ఆసక్తి వున్న వారిని ఈ పండుగ అయస్కాంతంలా ఆకర్షిస్తున్నది. తమ ప్రతిభను ప్రదర్శించుకోవడానికి ఇవి సరైన స్థలాలుగా యువత భావిస్తున్నారు. రొటీన్ కార్యక్రమాల నుండి విరామం పొందడానికి ఈ పండుగలు, ఉత్సవాలు ఉపయోగ పడుతున్నాయి. రోజువారీ ఒంటరితనం, నీరసం నుండి కొద్ది రోజులైనా ఉపశమనం పొందడానికి, కొత్త పరిసరాల్లో కొత్త పద్ధతులను అమలు చేయడానికి ఇవి వారికి ఉత్సాహాన్నిస్తున్నాయి. ఇక్కడ చేసే కార్యక్రమాలను, ప్రదర్శలను, తమ నైపుణ్యాన్ని, తమ అస్థిత్వాన్ని ఇతరులతో పంచుకోవడానికి సోషల్ మీడియా ముఖ్య పాత్ర పోషిస్తున్నది. వాట్సప్, ఫేస్‌బుక్ గ్రూపుల్లో, ఇన్‌స్టాగ్రాముల్లో వీడియోలు, ఫోటోల పోస్టింగ్‌లు, రీల్స్... ఈ కార్యక్రమాల్లో పాల్గొనడానికి మరింత ఆసక్తిని పెంచుతున్నాయి.

ఉత్సవం ఏదైనా ఉత్సాహం, ఉల్లాసం కావాలి

ప్రార్థనా మందిరాలు నిర్వహించే కార్యక్రమాల్లో కూడా యువత ఈ రకమైన ఆసక్తులతో పాల్గొంటున్నారు. రథం, విగ్రహాల ఊరేగింపులు, రంజాన్, క్రిస్‌మస్ సందర్భంగా జరిగే అన్ని కార్యక్రమాల్లో ఒకే తరహా డ్రస్సులతో పాల్గొంటున్న ధోరణి పెరుగుతున్నది. వివాహాల్లో కూడా ఇదే పద్ధతి వచ్చింది. ఒంటరిగా అదనపు డబ్బు చెల్లించి దైవదర్శనం పొందవచ్చేమో కాని...ఇలాంటి సామూహిక సంతృప్తిని పొందలేరు. నైవేద్యాల కోసమని చేసే రకరకాల వంటకాలు ప్రదర్శించుకోవడానికి, కొత్త వ్యక్తులతో సంబంధాలు కలుపుకోవడానికి ఈ ఉత్సవాలు తోడ్పడుతున్నాయి. వీటిలో భక్తిభావం ఉన్నప్పటికీ సామూహిక, సామాజిక సృజనాత్మకత ప్రధానంగా వుంటుంది. పాఠశాలలు, కాలేజీలు నిర్వహించే ఉత్సవాల్లో పిల్లలు, తల్లిదండ్రులు ఎంతో ఆసక్తితో పాల్గొంటున్నారు. వీటిల్లో తమ పిల్లలు పాల్గొనేందుకు వేలకు వేలు ఖర్చుపెట్టి విచిత్ర వేషాలు, నాట్యాలు, డ్యాన్స్‌లు వేయిస్తున్నారు. ఈ ప్రదర్శనలను సెల్‌ఫోన్లలో బంధించి బంధువులకు, మిత్రులకు చూపించి వారి నుండి ప్రశంసలు పొందడం చూస్తున్నాము. ఇలాంటి వాటిల్లో పాల్గొనడానికి పిల్లల కంటే తల్లులే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. తాము కోల్పోయిన బాల్యాన్ని తమ పిల్లల్లో చూసుకొని ఆనందం పొందడం జరుగుతుంది. అపార్ట్‌మెంట్ ఫంక్షన్లు, ఫ్యామిలీ గెట్‌టుగెదర్లు కూడా ఇలాంటి సామూహిక ఆసక్తిలో భాగమే.

ఈరోజు

కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను కలిసిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు

ఈరోజు ప్రతినిధి: షాబాద్ :టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జాతీయ ఎన్నికల కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వంశీ చందర్ రెడ్డి నేత బట్టి విక్రమార్కలను కలిసి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ MLA అభ్యర్థి గా స్థానికులకే అవకాశం ఇవ్వాలని ఇతర ప్రాంత వ్యక్తుకు అవకాశం ఇవ్వొద్దు అని టీపీసీసీ పెద్దాలకు తెలియజేసిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో సమన్వయా కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యాక్షులు జనర్దన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి సురేందర్ రెడ్డి,టీపీసీసీ మేంబర్ లు షాబాద్ దర్శన్, సున్నం వసంతం, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, బ్లాక్ ప్రసిడెంట్ పోలీస్ మధుసూదన్ రెడ్డి, నవాబ్ పేట్ మండలం పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, చేవెళ్ల సర్పంచ్ శైలజఆగిరెడ్డి, pacs చైర్మన్ %ణం=%, ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచు ల సంగం అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, తదితరులు ఉన్నారు.

జోనల్ స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన యం ఎల్ ఏ మెచ్చా

అశ్వారావుపేట ఈరోజు ప్రతినిధి: అశ్వారావుపేట మండలంలోని స్థానిక వ్యవసాయ కళాశాల నందు నిర్వహించిన అశ్వారావుపేట నియోజక వర్గ జోనల్ స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన అశ్వారావుపేట యం ఎల్ ఏ మెచ్చా నాగేశ్వరరావు .అనంతరం ఎంపీపీ జాతీయ పథకాన్ని ఎగరవేసి ఆటల పోటీలను ప్రారంభించారు.అలాగే పిల్లలకు ఆటలు అనేవి చాలా మానసిక ఉల్లాసాన్ని, కలిగిస్తాయని అలాగే ఆరోగ్య పరంగా మంచి ఫలితాన్ని ఇస్తాయని అలాగే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, పివి.సింధు కి కోటి రూపాయలు నజరానా తో పాటు భాగ్యనగరం లో ఇంటి స్థలం అందించరని,అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు గారి ఆధ్వర్యంలో మన మండలంలో నాలుగు గురుకులాలు నిర్వహిస్తున్నామని,గురుకులాల్లో చదివే విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి గాను బిఆర్ఎస్ ప్రభుత్వం 1,25,000 రూపాయలు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అనీ,కార్పొరేట్ పాటశాలలకు ధీటుగా ప్రతి ఒక్క పాఠశాలను అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యను అందిస్తూ అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుందని తెలియజేశారు.అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆటల ను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు దమ్మపేట %ఎవశీ% కె.లక్ష్మీ, వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ డీన్ శ్రీనివాస రెడ్డి,%ఓజూష్త్రం% గర్ల్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకయ్య, జోనల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.సృజన మరియు పిటి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ వారు అవగాహన కార్యక్రమం

TRAINING PROGRAMME FOR OFFICE BEARERS
ON HUMAN RIGHTS EDUCATION / CLUB/ GENDER EQUALITY /SDGS
People's Action for Rural Awakening (PARA)
Human Rights Club's (HRC)
Khammam Dist, Telangana State

బోనకల్, సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామం రైతు వేదిక నందు శుక్రవారం పాఠశాల విద్యార్థులకు హ్యూమన్ రైట్స్, చైల్డ్ రైట్స్ పై క్లబ్ లీడర్స్ కి పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ ఎవైకెనింగ్, పారా స్వచ్ఛంద సంస్థ వారు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హక్కులు అంటే ఏమిటి అలాగే లీడర్స్ కి ఎలాంటి లక్షణాలు ఉండాలి అని, పిల్లలు ఏ హక్కులను కలిగి ఉండాలి ఏ హక్కులు కలిగి ఉండకూడదు అని, వివక్షత, జెండరీ క్వాలిటీ మరియు బాలలు కలిగి ఉన్న చట్టాలు, బాల కార్మిక వ్యవస్థ ,అక్రమ రవాణా ,లైంగిక వేధింపులు బాల్య వివాహాలు అనే అంశాల మీద అవగాహన కల్పించడం జరిగింది అలాగే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిష్యులాభి లక్ష్యాలు రాబోయే కాలంలో అందరికీ అవసరం ఈ లక్ష్యాలు మన సాధించే దిశగా అడుగులు వేయాలనేది విద్యార్థులకు నేర్పించడం జరిగింది. ఈ లక్ష్యాన్ని మనం చేరాలంటే అందరి మీద ఈ బాధ్యత ఉంది అని ఆ బాధ్యతను సక్రమంగా అందరం నిర్వహించాలని సిరాభి లక్ష్యాలు మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బోనకల్, చింతకాని మండలాల్లో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు క్లబ్ లీడర్స్ కి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా ట్రైన్ ఎ కోఆర్డినేటర్ ఆనంద్, విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం అండ్ ఈ కోఆర్డినేటర్ అంబేద్కర్, ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ రమేష్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, సౌజన్య, ఉదయ్ కుమార్లు, రెండు మండలాల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్లకు ఇరువైపులా పేరుకుపోతున్న చెత్త కుప్పలు

పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యమే దీనికి కారణం అని గ్రామంలో చర్చలు

పేరుకుపోయిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించే విధంగా కృషి చేయాలి

వర్షాలు నేపథ్యంలో సమస్య మరింత జఠిలం

బోనకల్, సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా వుందనే విమర్శలు గ్రామంలో వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో శివారు ప్రాంతాల్లో ప్రధాన రహదారుల వెంబడి ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతూనే ఉన్నది. వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై కృష్ణ వైన్ సమీపంలో చెత్త కుప్ప డంపింగ్ యార్డ్ ను తలపిస్తుంది. ఇది పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమని పలువురు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రమై ఉండి కూడా సంబంధిత అధికారులు ఎందుకు కన్నెత్తి చూడటం లేదని ప్రతి ఒక్కరి నోట మాట. ప్రధాన రహదారిపై కుప్పలుగా పేరుకుపోయి విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుంది. అలా పోగుబడిన చెత్త అడపాదడపా కురుస్తున్న జల్లులకు తడిచి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించేందుకుగాను ప్రతి గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున ట్రాక్టర్ ఏర్పాటుచేశారు. అయితే వాహనం ప్రతిరోజు గ్రామంలో రోజుకో ప్రాంతానికి వెళ్లి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలి. కానీ వాహనం వెళుతుందా లేదా అనే బాధ్యత పంచాయతీ కార్యదర్శి చూసుకోవలసి ఉంటుంది. కానీ ఇక్కడ అవేమీ జరగటం లేదు. అలా జరిగితే రోడ్ల వెంబడి శివారు ప్రాంతాలు డంపింగ్ యార్డులుగా మారుతాయా అంటూ పలువురు అంటున్నారు. అసలే డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా సీజనల్ వ్యాధుల కాలం, ఈ దుర్వాసనకు విపరీతమైన దోమలతో గ్రామంలోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇది అధికారుల లోపమా లేదా పంచాయతీ వర్కర్ల నిర్లక్ష్యమా అని తెలియటం లేదు. బాధ్యతగా ఉండవలసిన పంచాయతీ కార్యదర్శి ఈ పేరుకుపోయిన చెత్త గురించి ఎన్నడూ పట్టించుకున్న పాపాన లేదు. రోడ్డుపై పోగైన చెత్తను పశువులు చెల్లాచెదురు చేస్తుండడంతో ఆ పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. అడపాదడపా కురుస్తున్న వర్షానికి ఆ చెత్త తడిచిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆయా మార్గాల్లో వెళ్లేవారంతా ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కనుక ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ పేరుకుపోయిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించే విధంగా కృషి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

పాల్గొన్న ఎమ్మెల్యే కార్పొరేటర్లు అధికారులు

మేడిపల్లి, సెప్టెంబర్22 ఈరోజు ప్రతినిధి: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన గణనాధునికి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నాడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఉప్పల్ సీఐ గోవిందరెడ్డి, ట్రాఫిక్ సీఐ అశోక్, ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ గౌడ్, సబ్ రిజిస్టర్ సురేందర్, ఎస్సైలు చిరంజీవి, చంద్రశేఖర్, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వరావు, బీఆర్ఎస్ నాయకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డిలు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన ప్రసాదాన్ని దిల్ సుక్ నగర్ పీఆర్ఆర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ పాలకొలను రమేష్ రెడ్డి మరియు వారి కుటుంబం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుకుట్ల నరోత్తం రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు వేముల తిరుపతిరెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు పల్లా మహేందర్ రెడ్డి, కార్యనిర్వహణ అధ్యక్షులు దూపాటి సురేష్ ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్ కుమార్, పొరేల్లి సాగర్, ఏవీ శ్రీధర్ రావు, కోశాధికారి రెడ్డిమల్ల యాదగిరి, సంయుక్త కార్యదర్శిలు గ్యారంపల్లి శివాజీ, మునుకుంట్ల అశోక్, దాసరాజు, ముఖ్య సలహాదారులు కొలనుపాక చంద్రమౌళి, పంచభట్ల రాంప్రసాద్ శర్మ, మండల శ్రీశైలం, కోడికంటి శ్రీనివాస్, రాజు జర్నలిస్టులు నరసింహారెడ్డి, శ్రావణ్ మరియు నవీన్ రెడ్డి, ఉదయ్ కుమార్, పవన్, నాగరాజు బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, అరటికాయల భాస్కర్, ఆకుల మహేందర్ అన్న బాలకృష్ణ, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ వర్సిటీ నిర్వాహకం దళిత విద్యార్థినికి సీటు నిరాకరణ

ఏం చేయాలో తోచని స్థితిలో దళిత విద్యార్థిని

అశ్వారావుపేట ఈరోజు ప్రతినిధి: అశ్వారావుపేట మండలానికి చెందిన గుంట్రు సూర్యనారాయణ వాళ్ళ అమ్మాయి గుంట్రు కీర్తన ఎంజెల్ చదివిన బడి ఆంధ్రాలో ఉంది కాబట్టి మీకు సీటు ఇవ్వమని కాళోజి యూనివర్సిటీ అభ్యంతరం తెలిపింది. వివరాల్లోకి వెళితే గుంటూరు కీర్తన ఏంజెల్ 1 తరగతి నుండి 5 వ తరగతి వరకు అశ్వారావుపేట లో ఓ స్కూల్లో చదివింది. తరువాత జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6 వ తరగతి ప్రవేశం కోసం కేంద్రప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ (2013 -2014) %ఎఅటబతీఖ్ఆశీఅ% కు ముందే , రాష్ట్రం విడిపోకముందే 2014 ఫిబ్రవరి లో %జుఇఖఎ% వ్రాస్తే సిటు వచ్చింది.ఆ తరువాత తెలంగాణా రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం ప్రక్కన ఉన్న యటపాక -2 నవోదయలో మన తెలంగాణ రాష్ట్రం లోని ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులు కు అడ్మిషన్లు ఇచ్చారు. ఇది తెలంగాణా కు సంబంధించిన నవోదయ స్కూల్. అక్కడ 6%ష్ట ఎశ్రీఖం౦% నుండి 10%ష్ట ఎశ్రీఖం౦% వరకు అక్కడే చదివింది. పిల్లలు అడ్మిషన్లు అయిన సంవత్సరానికి ఆ స్కూల్ ముంపు మండలాల లో భాగంగా ఆంధ్ర లో కలిపారు.తరువాత కీర్తన ఎంజెల్ ఇంటర్ మీడియట్ కరీంనగర్ లో సోషల్ వెల్ఫేర్ %జూజు% లో చదివింది . నీట్ విషయం లో ఆంధ్ర లోకల్ చేశారు . ఈమెకు కు ఈ సంవత్సరం నీట్ లో 392 మార్కులు వచ్చాయి. తెలంగాణా లో %వీదీదీూ% సీటు వస్తుంది .%బాజ% కేటగిరి ఉంది, కీర్తన కంటే తక్కువ మార్కులు వచ్చిన వారికి సీటు వచ్చింది. .రేసిడెన్స్, ఆధార్ ప్రూఫ్స్ అన్ని తెలంగాణ నే ఉన్నాయి. వివిధ కారణాల వల్ల బయట చదివిన పిల్లల కు రిసిడెన్స్ ను బట్టి లోకల్ స్టూడెంట్స్ గా పరిగణించి మెడికల్ సీట్లు ఇవ్వగలరు, అని తెలంగాణ హైకోర్టు ఆర్డర్ జారీ చేసింది . అలాగే కొంతమంది కి ఇచ్చారు.(మొదట కోర్ట్ ను ఆశ్రయించిన వారికి).ఆ తరువాత వీరు కోర్ట్ ద్వారా ఆర్డర్ కాపీ తీసుకొని యూనివర్సిటీ లో ఇచ్చిన గాని అప్పుడు ఓకే అని సీటు ఇవ్వలేదు. %ఖచీ=% యూనివర్సిటీ కి వెళ్లి కోర్ట్ ఆర్డర్ ఉండగా సీటు ఎందుకు ఇవ్వలేదని మీరు అడగగా మా కమిటీలో ఇవ్వొద్దన్నారు అని పంటలు అనేవి కారణాలు చెప్పి తప్పించుకుంటున్నారు. అని ఇది చాలా దారుణం అని కోర్టు చెప్పిన ఇలా చేయడం వలన పాప భవిష్యత్తు పాడైందని విద్యార్థిని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం హరీష్ రావు గారు యొక్క విద్యార్థిని విషయంలో కల్పించుకొని యూనివర్సిటీలో సీటు ఇప్పించవలసిందిగా విద్యార్థిని, తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

తల్లాడ పంచాయతీలో నూతన ట్రాక్టర్ ట్రక్ ప్రారంభం

పొడి చెత్త
పంచాయతీ తల్లాడ

తల్లాడ, సెప్టెంబర్, 22 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలోని పరిసరాల పరిశుభ్రత తోనేఆరోగ్యం అనే నినాదంతో తల్లాడ గ్రామపంచాయతీలో నూతనంగా తడి చెత్త పొడి చెత్త తరలించేందుకు మరొక నూతన ట్రాక్టర్ ట్రక్కును పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి ఈవో స్వర్ణ ఉమా పూజలు నిర్వహించి, వారి చేతుల మీదగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని తడి చెత్త పొడి చెత్తను తరలించేందుకు మరో ట్రక్కును గ్రామపంచాయతీలో ప్రవేశ పెట్టడం జరిగిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైశ్య సంఘాల లక్ష్మి (కరెన్సీ) గణపతి

మంచీర్యాల టౌన్, సెప్టెంబర్ 22, ఈరోజు ప్రతినిధి: మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయ కాలక్షేప మండపంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం, మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేశ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేకంగా అలకరించిన లక్ష్మి (కరెన్సీ) గణపతి ఆకట్టుకుంది. వినాయక చవితి మొదలుకుని నవరాత్రుల పాటు వైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మహల్తో పాటు మహాగణపతిని వివిధ రకాలుగా అలంకరించడం ఆనవాయితిగా వస్తుంది. ఇందులో భాగంగా గురువారం వివిధ రకాల పూలతో పుష్పగణపతిగా భక్తులు దర్శనం ఇవ్వగా శుక్రవారం రోజున ఒక్క రూపాయి మొదలుకొని ఐదు వందల రూపాయల నోట్లతో వివిధ రకాలుగా గణపతి మండపంను చూడముచ్చటగా దాదాపు స్వామివారికి అలంకరించిన కరెన్సీ నోట్లు 23 లక్షల 23 వేల 23 రూపాయలు తో అలంకరించారు. దీంతో మంచిర్యాలతో పాటు చుట్టు పక్కల నుండి పెద్ద ఎత్తున భక్తులు లక్ష్మి గణపతిని దర్శించుకునేందుకు విచ్చేశారు. దీంతో వైశ్యసంఘం, యువజనసంఘం కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని రకాల ఏర్పాటు చేసి భక్తులకు కరెన్సీ గణపతి దర్శనంకు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉదయం లక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున మహిళామణులు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే సాయంత్రం గణేష్ మహల్లో సామూహికంగా సంకటనాశన గణేష్ స్తోత్రం పారాయణం చేపట్టారు. ఈ కార్యక్రమాలలో వైశ్య సంఘాల చైర్మన్ ముక్త శ్రీనివాస్, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రాజేశం, కార్యదర్శి గంప చంద్రశేఖర్, కోశాధికారి కొత్త జయప్రకాష్, యువజన సంఘం అధ్యక్షుడు అక్కెనపెల్లి రవీందర్, కార్యదర్శి కొలిపాక విఘ్నేష్, కోశాధికారి మోటూరి సంపత్, మహిళా విభాగం అధ్యక్షురాలు నాగిశెట్టి జ్యోతి, కార్యదర్శి అల్లెంకి శివానితో పాటు వైశ్య సంఘాల నాయకులు చిలువేరు వైకుంఠం, చిలువేరు శ్రీనివాస్, కటుకం హరీష్ ముస్త్యాల శ్రీనివాస్, తోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పట్నం మాణిక్యం జన్మదిన వేడుకలు

సంగారెడ్డి, ఈరోజు ప్రతినిధి: డిసిసిబి వైస్ చైర్మన్, పియంకె ఫౌండేషన్ చైర్మన్ పట్నం మాణిక్యం జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పియంకె ఫౌండేషన్ సభ్యులు తమ అభిమానాన్ని చాటుతూ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ గడ్డ ఆలయంలో పట్నం మాణిక్యం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పట్నం మాణిక్యంను సత్కరించి ఆశీర్వచనం అందజేశారు. తరువాత భారీ ర్యాలీ నిర్వహించారు. అభిమానులు, యవత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ర్యాలీ గణేష్ గడ్డ నుండి ఇస్మాయిల్ ఖాన్ పేట మీదుగా ఫసల్ వాది చౌరస్తా నుండి సంగారెడ్డి ఐ బి వద్దకు చేరుకుంది. అభిమానుల జనసందోహం మధ్య మాణిక్యం కేక్ కట్ చేయగా ఫౌండేషన్ సభ్యులు భారీ బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. తర్వాత ర్యాలీ గోకుల్ కన్వెన్షన్ హాల్ వరకు కొనసాగింది. గోకుల్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు, వికలాంగులకు స్కూటీలు పంపిణీ చేశారు. అంబులెన్స్ ను ప్రభుత్వ ఆసుపత్రి అధికారులకు అందజేశారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎంపీపీ మనోజ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఐ సి మోహన్, బీరయ్య యాదవ్, శ్రీధర్ రెడ్డి, ఆత్మకూర్ నగేష్, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతో మానసిక ప్రశాంతత...

అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మెన్ గుర్రాల శ్రీధర్

వరసిద్ధి వినాయకుని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 22, ఈరోజు ప్రతినిధి: ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అంజనీపు పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని భగత్ సింగ్ నగర్ లో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుని నవ రాత్రోత్సవాల్లో భాగంగా వేదండితుల ఆధ్వర్యంలో సిద్ధి, బుద్ధి గణపతి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనీపుత్ర చైర్మెన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ దేవునిధ్యానం, పఠనంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. లంబోదరుని సేవలో ప్రతీ ఒక్కరూ పాల్గొని జీవితంలో అనుకున్న విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

వరసిద్ధి వినాయకుని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అన్నదానంలో 2500 పాల్గొన్నారు. జిల్లాలో అత్యంత వైభవపేతంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో పిల్లలు పెద్దలు బారులుతీరారు. అందరి సౌకర్యార్థం సకల ఏర్పాట్లు చేసినట్లు అంజనీ పుత్ర ఎస్టేట్స్ ఎండీ పిల్లి రవి తెలిపారు.

వరసిద్ధి వినాయక సేవలో పలువురు..

వరసిద్ధి వినాయకుని దర్శించుకునేందుకు గురువారం జిల్లా క్రీడాదికారిశ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ దుర్గాప్రసాద్, మత్స్య శాఖ అధికారి సత్య నారాయణ, అధికారులు, సీఐ రాజు,సంజీవ్, ఎస్సై రాజేందర్, జగదీష్, శ్రీనివాస్ లతో పాటు పలువరు ప్రజా ప్రతినిదులు, అంజనీ పుత్ర డైటరెక్టర్ల్లు, ఖాతాదారులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

దేవసేన గ్రూప్ ఆధ్వర్యంలో వినాయకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు

శంకరపట్నం సెప్టెంబర్ 22ఈరోజు ప్రతినిధి: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శంకరపట్నం మండలం కేంద్రంలోని మెయిన్ రోడ్ లోని మీసేవ వెనకాల గల వినాయక మండపంలో గురువారం మహిళలు కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవసేన మహిళ సంఘం సభ్యులు పాల్గొని విగ్నేశ్వరుడికి కుంకుమార్చన ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. వేద పండితులు అభిషేక్ శాస్త్రి పూజా క్రతువు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

టిఎవైఎస్ రాజాపూర్ గ్రామ అధ్యక్షుడిగా మాతంగి ప్రసాద్

శంకరపట్నం సెప్టెంబర్ 22ఈరోజు ప్రతినిధి: తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జలకాంతం ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ ఏర్పాటు చేశారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా మాతంగి ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా మాతంగి సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా మాతంగి పవన్ లను సతీష్ నియమించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొజ్జ రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి ఓదెలు సీనియర్ నాయకులు మాతంగి కొమురయ్య, మాతంగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సండ్రకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ లక్ష్మీనారాయణ..

తల్లాడ, సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మండలంలోని బస్వాపురం గ్రామంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శంకుస్థాపన చేసేందుకు హాజరైన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యకు గ్రామ సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. బసవపురం నుండి పెద్ద కోరుకొండి వెళ్లేందుకు ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని తాను ఎమ్మెల్యే సండ్ర దృష్టికి తీసుకెళ్లానని, ఆయన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కొరకు నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రానున్నా రోజుల్లో కూడా గ్రామ అభివృద్ధికి పాటుపడతానని, గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన జెడ్పిటిసి అవినాష్ రెడ్డి



ఈరోజు ప్రతినిధి: షాబాద్ షాబాద్ మండల్ బోడంపహాడ్ గ్రామానికి చెందిన కళ్లెం పద్మమ్మకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 1లక్ష రూపాయల చెక్కును అందజేసిన జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలతో పాటు కష్టాల్లో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలు ఆదుకోవడానికి ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు

ఎస్ సి వర్గీకరణ చేయాలని కలెక్టరేట్ ముట్టడించిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు

మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 22, ఈరోజు ప్రతినిధి: ఎస్ సి వర్గీకరణ చేయాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడించిన నాయకులు. అనంతరం కార్యాలయఏ ఒకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకి కట్టుబడి లేకుండా మాదిగలను మాసం చేసిన బిజెపి పార్టీ చిత్త శుద్ధితో లేని కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ ఊసెత్తని బి ఆర్ ఎస్ పార్టీ అని విమర్శించారు. గత 29 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్ సి లలో ఏబిసిడి వర్గీకరణ కావాలని పోరాటం చేస్తున్న సందర్భంలో అన్ని పార్టీలు వర్గీకరణ కి మద్దతిచ్చారు. కానీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించే కాడ అన్ని పార్టీలు మాదిగలను మోసం చేశాయని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మాదిగలు చేసే ఉద్యమానికి అనేక సందర్భాలలో అండగా నిలబడి అధికారంలోకి వచ్చాక వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలు గడిచిన వర్గీకరణ చేయకుండా కాలయాపన చేయడం ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పిస్తుందని అనేక ఆశలు పెట్టుకున్న మాదిగల కి నిరాశ మిగిలింది కానీ మరింత ఉద్యమ స్ఫూర్తిని కూడా రగిలించిందని అన్నారు. త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలలో ఏ పార్టీకి ఏ విధంగా బుద్ధి చెప్పాలో మాదిగలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్ మాదిగ ముల్కాల ప్రశాంత్ మాదిగ ఎల్కటూరి వేణు మాదిగ ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి చిప్పకుర్తి సతీష్ మాదిగ ఎం ఎస్ పి మంచిర్యాల నియోజకవర్గ కో ఆర్డినేటర్ కన్వీనర్ మంతెన మల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల కిషోర్ కుమార్ వైద్య సేవలు మరువలేనివి: మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ

బోనకల్, సెప్టెంబర్ 22ఈరోజు ప్రతినిధి: డాక్టర్ నాదెండ్ల కిషోర్ కుమార్ వైద్య సేవలు మరువలేనివి అని , ఆయన అకాల మృతి బోనకల్ మండలానికి తీరని లోటని మాజీ జడ్పిటిసి బానోతు కొండ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడాక్టర్ కిషోర్ కుమార్ సుమారుగా 30 సంవత్సరాల పాటు బోనకల్ మండలానికి వైద్యరంగంలో అనేక సేవలు అందించారని, పేద ప్రజలకు ఆయన ఉచిత వైద్య సేవలు అందించడం ఆయన మంచి మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. గతంలో నా కోరిక మేరకు రెండు సంవత్సరాల పాటు బోనకల్ గ్రామంలో ప్రతినెల ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా ప్రతినెల సుమారుగా ఒక లక్ష రూపాయల ఖర్చుతో ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారని ఆయన గుర్తు చేశారు. ఆయన వైద్యరంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో సైతం ఉన్నత పదవులు అలంకరించి పేద ప్రజలకు సేవ చేశారని, అలాంటి వ్యక్తి అకాలంగా అనారోగ్యంతో మృతి చెందడం పేద ప్రజలకు తీరని లోటని ఆవేదన చెందారు. డాక్టర్ కిషోర్ కుమార్ మృతి బోనకల్ మండలానికే కాకుండా వారి కుటుంబానికి కూడా తీవ్ర విషాదం మిగిల్చిందని, వారి కుటుంబ సభ్యులు ధైర్యంతో ఉండాలని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన వైద్య సేవలు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని, కుటుంబ సభ్యులు ధైర్యం కోల్పోకుండా నిబ్బరంగా ఉండాలని కొండ కోరారు.

అన్నదాన కర్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్

మల్లాపూర్, సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామంలో ఎ.వై.సి.వై నిర్వహించిన వినాయక అన్నదాన కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ కుమార్ హాజరయ్యారు ముందుగా వినాయకునికి పూజలూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎ.ఎం.సి చైర్మెన్ కదుర్క నర్సయ్య, సర్పంచ్ కొంపెల్లి సరోజన, ఉపసర్పంచ్ కదుర్క గంగ నర్సయ్య, ఏలేటి వెంకటరెడ్డి, పన్నాల రవి, చేదల రాజారెడ్డి, పార్టీ మండల నాయకులు తోట శ్రీనివాస్, వైస్ ఎంపిపి గౌరి నరేష్, మాజీ జడ్పీటిసి దేవ ముత్తమ్మ మల్లయ్య, నాయకులు కృతం సురేష్, బారతల సందీప్, గ్రామ ప్రజలు మరియు అంబేడ్కర్ యువ చైతన్య యూత్ సభ్యులు హాజరయ్యారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోండి..: ప్రభుత్వానికి బాధితుల విజ్ఞప్తి

హైదరాబాద్ ఈరోజు ప్రతినిధి: అధికార బలంతో పేద, మధ్యతరగతి ప్రజలకు చెందిన భూములను కబ్జా చేస్తున్న కబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని ఘట్ కేసర్ మండలం కొర్రెముల బాధితులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు ప్రభాకర్ రెడ్డి, శివరెడ్డి, రాజేష్ లు మాట్లాడారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, కొర్రెముల గ్రామానికి చెందిన 796 సర్వే నెంబర్ లో గల తాము నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేశామని చెప్పారు. తమ భూములకు ఆనుకొని ఉన్న భూములను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి కొనుగోలు చేశారని చెప్పారు. మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం అంటూ తమ భూములను సైతం కలుపుకొని ప్రహరీ నిర్మించారని అన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన తమపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో శ్రమించి కొనుగోలు చేసిన తమ భూములను తిరిగి ఇవ్వాలని సదరు ఎమ్మెల్సీ ని బ్రతిమిలాడినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తమను వేధింపులకు గురిచేస్తున్న సదరు ప్రజాప్రతినిధిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు.

గణేష్ ఉత్సవాల్లో అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని

మధిర రూరల్ సెప్టెంబరు 22 ఈరోజు ప్రతినిధి: మండలం ఆత్కూర్ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుడుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానం ప్రారంభించిన నందినివిక్రమార్క ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వినాయక చవితి పర్వదినాన అన్నదాన కార్యక్రమం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి గణేష్ ఉత్సవాల్లో ప్రజలకు అన్నదానం చేయటం వల్ల ఆ వినాయకుడి కృపకు పాత్రులు అవుదామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో రంగా హనుమంతరావు కిషోర్ చావా వేణు మిర్యాల రమణగుప్తా, దారా బాలరాజు దెందుకూరు సర్పంచ్ కోట విజయశాంతి , కోట వెంకట కృష్ణ కోన దని కుమార్ నాగభూషణం పారుపల్లి విజయ్ బొల్లె పోగు సత్యానందం చిలువేరు బుచ్చిరామయ్య దుంప వెంకటేశ్వరరెడ్డి ,మీనగు రాములమ్మ, బిట్రా ఉద్దండయ్య సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు. మీనుగువేలాద్రి. రమణ నాయక్. మాగం ప్రసాద్. తోట సాయి. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

కెసిఆర్ సార్ మా మొర ఆలకించండిఅంగన్వాడి ఉద్యోగులు కొంగ జపం. చావా పద్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి

మధిర సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా 11వ ఈరోజు మధిర లోని ఎమ్మార్వో ఆఫీస్ మెయిన్ రోడ్డు నందు కెసిఆర్ సార్ మా మొర ఆలకించండి అంటూ కొంగ జపం కార్యక్రమాన్ని చేశారు.. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు చావా పద్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు, ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అయినవారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేదని, కనీస వేతన చట్టం అమలు పరచడం లేదని, అదనపు పనికి వేతనం ఇవ్వటం లేదని పేర్కొన్నారు. అంగన్వాడి ఉద్యోగులను ఆయాలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, అదనపు, పనికి అదనపు వేతనం ఇవ్వాలని రాజకీయ ఒత్తిడి లను నివారించాలని, పని భారాన్ని తగ్గించాలని ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించాలని ఇప్పటివరకు తొమ్మిది రోజుల పాటు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి కళ్ళు లేవని ఆమె అన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, సిఐటియు మధిర టౌన్ కన్వీనర్ పడకంటి మురళి, సిఐటియు సభ్యులు పాల్గొన్నారు

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్స్ పెంచాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలనీ ఫీజు దీక్ష చేయటం జరిగింది. ఈ దీక్షను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యార్థుల జీవితాలలో వెలుగులు నిండుతాయి అని ఆశించారు కానీ నేడు తెరాస ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు గత 4 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా 5,177 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి. కాని విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం విడుదల చేయకపోవడతో ఒక వక్క కళశాలల యాజమాన్యాలు కాలేజీ ఫీజు కడితే తప్ప సర్టిఫికెట్ లు ఇవ్వమని ఫీజులు కట్టాలని వేడిస్తున్నాయి. ఇంకో పక్క తల్లి దండ్రులు ఫీజు కట్టలేమాని చెప్పడంతో ఉన్నత చదువులు చదువుకొలము అని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. స్కాలర్షిప్ మీదనే ఆధారపడి చదువుతున్న విద్యార్థులకు ఉన్నత చేదువులకు గొడ్డలి పెట్టుగా ప్రభుత్వం వ్యవహారిస్తున్నదని ఆరోపించారు. ధనిక రాష్ట్రం అని చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం తీరు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉ ందన్నారు. బంగారు తెలంగాణలో విద్యార్థులకు భరోసా ఇవ్వాలేని తెరాస ప్రభుత్వం కొనసాగడం సిగ్గు చేటు అన్నారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి కానీ విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్ షిప్ మాత్రం అంతే ఉంటున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్స్ పెంచాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్స్ విడుదలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలనీ అన్నారు. ప్రయివేట్ కళాశాల యాజమాన్యాలు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతొ విద్యార్థుల నుండి ఫీజులు వసూళు చేయకుండా ప్రభుత్వమే పూర్తి ఫీజులు చెల్లించాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చెప్పాడుతామనీ హెచ్చరించారు. ఈ దీక్షకు , డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఎమ్మార్పీఎస్, సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్ జిల్లా కమిటీ సభ్యులు విప్లవ్, తరంగ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష, కార్యదర్శిలు బి. వంశీ, శ్రీకాంత్ నాయకులు వినయ్, వినోద్, సంపత్ విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బి ఎన్ ఆర్ ట్రస్ట్

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: నందివనపర్తి గ్రామానికి చెందిన పోలోజు నాగేష్ చారీ – లావణ్య కుమార్తె పూర్ణిమ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో తల్లిదండ్రులు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది..అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలు పూర్ణిమ గురించి స్థానికుల ద్వారా విషయం తెలుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించి వారి కుటుంబానికి వైద్యం కోసం అయ్యే ఖర్చుల నిమిత్తం కొరకు తన వంతుగా ఆర్థికంగా 10,000 రూపాయలు అందజేయడం జరిగింది..అలాగే వారికి ధైర్యాన్ని ఇచ్చి కుటుంబానికి ఎల్లవేళలా బి ఎన్ ఆర్ ట్రస్ట్ అండ దండ వుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్,గ్రామ కరోబార్ నూకం మహేందర్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చర్ల వెంకటరమణ పాల్గొనడం జరిగింది...

నూతనకల్లులో వినాయకునికి ప్రత్యేకపూజలు చేసిన నాయకులు..

తల్లాడ, సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో రామాలయంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆ విగ్రహానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావుతో కలిసి తదితర నాయకులు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, సర్పంచులు శీలం కోటారెడ్డి, నాయకులు బద్దం కోటారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు(జి.వి.ఆర్), వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణ్, బలవంతంపు లోకేశ్వరరావు, వార్డు నెంబర్ కర్ల కంటి శ్రీనివాసరావు, నారపోగు జమలయ్య, తేలపుట కృష్ణ, పాల్గొన్నారు.

వినాయక మండపాల దగ్గర పూజలు చేసిన పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూర్ ఈరోజు ప్రతినిధి:, తాండూర్ వినాయక మండపాల దగ్గర ఎమ్మెల్యే తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు శుక్రవారం రోజు పర్యటించి పూజలు చేశారు భగవంతుడు తాండూర్ ప్రాంత ప్రజలు సుఖంగా ఉంచాలని పంటలు బాగా పండాలని వ్యాపారస్తులు అందరు బాగుండాలని భగవంతుని కోరారు. తాండూర్ వినాయక చవితి దగ్గర వెలిసిన వినాయకునికి ప్రత్యేకంగా పూజలు చేశారు ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వినాయక కార్యక్రమాలు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్ ,కౌన్సిలర్ నర్సింలు. టిఆర్ఎస్ నాయకులు పట్టణంలో నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నారుగూడెంలో అన్నదానాన్ని ప్రారంభించిన మట్టా రాగమయి, సర్పంచ్ మమత..

తల్లాడ, సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సాయిబాబా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకురాలు మట్టా రాగమాయి, అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత చేతులమీదుగా ప్రారంభించారు. తొలుత పీటలపై గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత దంపతులు కూర్చున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాగమయి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమెను సర్పంచ్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు, దుగ్గి నేని గోపయ్య, ఆపతి పెద్దరామారావు, ఆపద చిన్న రామారావు, మల్లిడి శేషయ్య, మల్లిడి వెంకటయ్య, పూనాటి సత్యమయ్య, మారెళ్ళ వెంకటయ్య, పాపినేని మధుసూదన్ రావు, పసుమర్తి పుల్లారావు, నున్న సాందీకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, తాళ్ల జోసెఫ్, తుమ్మలపల్లి రమేష్, గోగినేని తిరుమలరావు, దొడ్డ సత్యం, రాగం తంబి, షేక్. యాకూబ్ పాషా, షేక్ మైమూద్ పాషా, మహిళలు పాల్గొన్నారు.

ఆర్డిఓ కార్యాలయంను సందర్శించిన కలెక్టర్ హరీష్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: , ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి ఇబ్రహీంపట్నం నియోజవర్గమునకు సంబంధించిన పలు అభివృద్ధి పనులపై, భూ సమస్యలపై ఆర్డీఓ, తహసిల్దారులు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ నియోజవర్గమునకు సంబంధించిన పనులు పెండింగ్ లో లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, తహసిల్దారులు, సంబంధిత అధికారులు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, కాగజ్ ఘట్ సర్పంచ్ పంది అండాలు వెంకటేష్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నారుగూడెంలో కొండూరు సుధాకర్ పర్యటన..

తల్లాడ, సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ శుక్రవారం పర్యటించారు. గోవిందు శ్రీను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొండూరు సుధాకర్ కి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వరరావు తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనువాసరావు, ఎర్రి నరసింహారావు, మోతుకూరి శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఒమిక్స్ సంస్థతో వై.ఎన్.కళాశాల ఒప్పందం

నరసాపురం, సెప్టెంబర్ 22 ఈరోజు ప్రతినిధి: భీమవరంకు చెందిన ఒమిక్స్ నెక్స్ట్ జెన్ లెబొరేటరీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థతో స్థానిక వై.యన్. కళాశాల ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్స్ ప్రాజెక్ట్స్ పై శిక్షణ ఇవ్వడం మరియు ఎంప్లాయ్ బిలిటి స్కిల్స్ పెంపొందించే విదంగా అవగాహన కల్పించటం, కేంపస్ ప్లేస్మెంట్స్ ను కల్పించడం, వర్క్షాప్స్ నిర్వహించడం, స్టూడెంట్స్ కు స్టార్ట్–అప్స్ పై అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఒమిక్స్ జెన్ లెబొరేటరీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.మురళీకృష్ణ తెలిపారు. సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పి. మధుబాబు మాట్లాడుతూ నర్సింగ్ కోర్సులు, ఫార్మా కోర్సులు, మెడికల్ అండ్ హెల్త్ టెక్నాలజీలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అవగాహన కల్పించడం, హెల్త్ కేర్, మెడికల్ చెకప్ టెస్టింగ్ లకు ఉన్న డిమాండ్ పై అవగాహన కల్పించడం, సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెట్ డాక్టర్ చినమిల్లి సత్యన్నాయణరావు మాట్లాడుతూ ఈ సంయుక్త ఒప్పందం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత పోటి ప్రపంచంలో ఉపాదిపొందుటకు కావలసిన నైపుణ్యాలను పెంపొందించుకొనే విదంగా శిక్షణ అవకాశాలను కల్పిండం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి. అప్పారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ చింతపల్లి కనకారావు, బెజవాడ వెంకటరత్నం, డాక్టర్ ఎల్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తేలు కుట్టి బాలిక మృతి

గోకవరం ఈరోజు ప్రతినిధి: సెప్టెంబర్ 22: తేలు కుట్టడంతో 7 సంవత్సరాల బాలిక మృతి చెందిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం, రంపయర్రంపాలెం లో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నూకతట్టు శ్రీను, ప్రశాంతి దంపతుల కుమార్తె తభితకు 7సంవత్సరాల వయస్సు.గ్రామ లో ఎం.పీ పి.స్కూల్ 1తరగతీ చదువుతున్నది. స్కూల్ నుంచి ఇంటికి వెళ్లి ఆడుకుంటున్న సమయంలో తేలు కుట్టడంతో స్థానిక ఆర్ఎంపి డాక్టర్ దగ్గరికి తీసుకు వెళ్ళగా ఆర్ఎంపీ వైద్యం అనంతరం. గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం అనంతరం. మెరుగైన వైద్యం అందించడం కోసం రాజమండ్రి ప్రభుత్వా ఆసుపత్రికి తీసుకువెళ్లగా రాత్రి 7 నుంచి 12 గంటల వరకు వైద్యం అనంతరం బాలిక పరిస్థితి విషమించడంతో బాలిక కు మెరుగైన వైద్యం అందించడం కోసం హుటాహుటీన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. గురువారం సాయంత్రం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు . శ్రీను ప్రశాంతి ముద్దుగా పెంచుకున్న తన కుమార్తె చనిపోవడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరాయ్యారు.

నిజాయితీకి నిలువెత్తు దర్పణం శ్రీవల్లి

భీమిలి ఈరోజు ప్రతినిధి: సెప్టెంబర్ 22: నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యంగా పని చేసిన పద్మనాభం మండల ఎమ్మార్వో శ్రీవల్లిని అందరూ కొనియాడుతున్నారు. పేదల పాలిట పెన్నిధిగా అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ధీర మహిళగా తనదైన ముద్ర వేసుకున్నారు శ్రీవల్లి. నీతి నిజాయితీకి పోయే ఆమెను కొంతమంది అక్రమార్కులు కలిసికట్టుగా చేరి ఆమెను ఎలాగైనా వేరేచోటకు పంపించేయాలని పథకం పన్నారు. అదే అదునుగా స్థానిక ఎమ్మెల్యే సహకారం తీసుకుని పై స్థాయిలో పావులు కదిపారు. చివరకు వారు అనుకున్నదే అయింది. ఫలితంగా శ్రీవల్లికి బదిలీ వేటు వేసి గాజువాక మండలానికి పంపించారు. ఈ పరిణామంతో అక్రమార్కులు సంబరాలు చేసుకుంటున్నారు. భూకబ్జాలు, వైట్ కాలర్ నేరాలకు పాల్పడే అక్రమార్కులు యధాలాపంగా వారి పని కానిస్తున్నారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే శ్రీవల్లిని బదిలీ చేయడం పట్ల పలువురు విస్మయం చెందుతున్నారు. ఈ ఏడాది మార్చి 31వ తేదీన పద్మనాభం ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన శ్రీవల్లి కొద్దికాలంలోనే రెవెన్యూ రికార్డులు సరిచేసి బాగోతాలను ఉన్నతాధికారులకు నివేదించారు. అసలైన పేదలకు మేలు కలిగేలా చూశారు. దీంతో మండల ప్రజల చేత సెహభాష్ అనిపించుకున్నారు. ఏది ఏమైనా శ్రీవల్లి తనదైన మార్క్ వేసుకున్నారని చెప్పవచ్చు.

క్రాస్ రోడ్స్ లో "7/జి బృందావన కాలనీ" కి సాలిడ్ రెస్పాన్స్.!

టాలీవుడ్ గత ఏడాది స్టార్ట్ అయ్యిన రీ రిలీజ్ ట్రెండ్ లో అయితే లేటెస్ట్ గా రీ రిలీజ్ కి వచ్చిన ఓ కల్ట్ క్లాసిక్ చిత్రం "7/జి బృందావన కాలనీ" కూడా ఒకటి. యంగ్ హీరో రవికృష్ణ హీరోగా సోనియా అగర్వాల్ హీరోయిన్ గా వెర్సటైల్ దర్శకుడు సెల్వరాఘవన్ తెరకెక్కించిన ఈ చిత్రం అప్పట్లో సెన్సేషనల్ హిట్ అయ్యింది. మరి ఈ చిత్రం మళ్ళీ ఇన్నాళ్ళకి రీరిలీజ్ కి తీసుకురాగా ఈ చిత్రానికి తెలుగు స్టేట్స్ లో మంచి రెస్పాన్స్ వచ్చింది.మరి మెయిన్ గా మాస్ థియేటర్స్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో అయితే సినిమా మార్నింగ్ షో నుంచే సాలిడ్ రెస్పాన్స్ నమోదు అయ్యింది. దీనితో మేకర్స్ కూడా ఈ సినిమా రెస్పాన్స్ ని ఆడియెన్స్ కి షేర్ చేసుకున్నారు. థియేటర్స్ లో మళ్ళీ ఇన్నాళ్ళకి చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా పాటలు సీన్స్ ని ఓ రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారు. ఇక ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. అలాగే ఏ ఎం రత్నం నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

అఖండ రేంజ్‌లోనే స్కంద..

దర్శకుడు బోయపాటికి ఓ మార్క్ ఉంటుంది. తన సినిమాల్లో కచ్చితంగా ఎమోషనల్ అండ్ యాక్షన్.. రెండిటినీ బ్యాలెన్స్ చేస్తూ తెరకెక్కిస్తుంటారు. పవర్ ఫుల్ డైలాగ్స్, పవర్ ఫుల్ యాంబియన్స్, హీరో యాటిట్యూడ్, బలమైన రౌడీలు, అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్.. మొత్తంగా హై ఓల్టేజ్ యాక్షన్ అండ్ మాస్ ఎంటర్ టైనర్ తో.. మాస్ ఆడియెన్స్‌కు కావాల్సినంత ఫుల్ మీల్స్ పెడతారు. అయితే ఇప్పుడు ఆయన నుంచి అఖండ లాంటి భారీ బ్లక్ బాస్టర్ హిట్ తర్వాత రాబోతున్న చిత్రం స్కంద. ఈ చిత్రం మరో ఆరు రోజుల్లో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సెప్టెంబర్ 28న రిలీజ్ కానుంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో బోయపాటి ఈ చిత్రాన్ని చేశారు. ఈ చిత్రంపై మొదటి నుంచి భారీ అంచనాలే ఉన్నాయి. టైటిల్, టీజర్ అన్నీ మంచి రెస్పాన్స్ ను తెచ్చుకున్నాయి. ట్రైలర్ కూడా రొటీన్ స్టైల్ లోనే ఉన్నా పవర్ ఫుల్ గానే సాగింది. అలాగే ఈ సినిమాకు అఖండ చిత్రానికి కాస్త పోలీకలు కనిపిస్తున్నాయి. స్కంద ట్రైలర్‌లో రామ్ పక్కా మాస్ అవతార్ సినీ ప్రియులు, అభిమానులకు బాగా ఆకట్టుకున్నాయి. ప్రచార చిత్రాలన్ని చూస్తే.. బోయపాటి మార్క్ పక్కా కనిపించింది. దీనికి రామ్ ర్యాంపేజ్ యాక్షన్ తోడవ్వడం వల్ల సినిమాలో రామ్ పాత్ర ఎంతటి మాస్ రేంజ్ లో ఉండబోతుందో అర్థమైపోయింది. మొత్తంగా బోయపాటి మార్క్ యాక్షన్... అఖండ సహా ఇతర చిత్రాలు ఎలా ఉంటాయో.. స్కంద కూడా అలానే ఫ్యామిలీ డ్రామా ఇతర కమర్షియల్ హంగులతో పక్కా హై ఓల్టేజ్ యాక్షన్ సినిమా ఉండబోతుందని దాదాపుగా స్పష్టమవుతోంది.ఇక ఈ స్కంద సినిమా ఫుల్ రన్ టైమ్ 167 నిమిషాలు. అంటే 2 గంటల 47 నిమిషాలు. అఖండది కూడా సేమ్ ఇదే రన్ టైమ్. 167 నిమిషాలే. ఇకపోతే అఖండలో బాలయ్య ద్విపాత్రాభినయంలో నటించగా.. అందులో అఖండ పాత్ర.. ఎంతగా హైలైట్ అయిందో తెలిసిన విషయమే. ఈ పాత్రలో బాలయ్య గెటప్, యాక్షన్, డైలాగ్స్.. ప్రతీది సినిమాకే హైలైట్ గా నిలవడంతో పాటు సినిమా సక్సెస్ అవ్వడంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు స్కందలో కూడా రామ్ పోతినేని సెకండ్ లుక్.. మాస్ అవతార్ రోల్ అలానే కనిపిస్తోంది. అతడు విలన్లపై ఊరమాస్ గా విరుచుకుపడుతూ భయపెట్టేది చూస్తుంటే... ఈ పాత్రే సినిమాకు హైలైట్ అవ్వడబోతుందని అర్థమవుతోంది. అచ్చం అఖండలానే ఇంటెన్స్ యాక్షన్ ఎపిసోడ్స్ తో సాగుతుందని తెలుస్తోంది. ఇకపోతే తమన్ మ్యూజిక్ అందించిన పాటలకు కూడా మంచి రెస్పాన్సే వచ్చింది. మొత్తంగా అఖండ తరహాలో.. స్కందలోనూ హై మూమెంట్స్, పవర్ ఫుల్ గా రామ్ సెకండ్ లుక్, ఎమోషన్స్, ఇతర ఇంటెన్స్ యాక్షన్ ఎపిసోడ్స్?, సాంగ్స్ అన్ని ఉన్నట్లు కనిపిస్తోంది. అలాగే బోయపాటి కూడా సినిమా ఔట్ ఫుట్ పై ఫుల్ కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నారు.

522 కోట్లతో "గదర్ 2"



సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ, గౌరవ్ చోప్రా, మనీష్ వాధ్వ, సిమ్రాట్ కౌర్ ప్రధాన పాత్రల్లో అనిల్ శర్మ దర్శకత్వం లో తెరకెక్కిన పీరియడ్ యాక్షన్ డ్రామా గదర్ 2. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజై సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం బాలీవుడ్ లో ఆల్ టైమ్ రికార్డు లను క్రియేట్ చేస్తుంది. ఈ సినిమా ఇప్పటి వరకూ 522 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టింది. ఆరో వారం ఈ సినిమా 4.7 కోట్ల రూపాయల కి పైగా వసూళ్లు రాబట్టింది. దంగల్, కేజీఎఫ్ 2, బాహుబలి 2 చిత్రాలని క్రాస్ చేసిన ఈ చిత్రం బాలీవుడ్ లో సెన్సేషన్ క్రియేట్ చేయడం జరిగింది. అయితే జవాన్ నుండి గట్టి పోటీ ఉండటం తో కలెక్షన్స్ తగ్గినట్లు కనబడుతోంది. జవాన్ చిత్రం బాలీవుడ్ లో ఆల్ టైమ్ రికార్డు లు క్రియేట్ చేస్తుండటం తో గదర్ 2 ను కూడా బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

లియో అప్‌డేట్.. డైరెక్టర్ పై ఫ్యాన్స్ అసంతృప్తి



తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న లియో సినిమా విడుదలకు సిద్ధం అవుతోంది. దసరా కానుకగా వచ్చే నెలలో విడుదల కాబోతున్న ఈ సినిమా ఫైనల్ ఎడిటింగ్ పూర్తి అయిందని, సెన్సార్ కార్యక్రమాలకు ఈ సినిమాను పంపించేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఈ సమయంలోనే లియో సినిమా రన్ టైమ్ ను 2 గంటల 39 నిమిషాలకు ఫిక్స్ చేసినట్లుగా తెలుస్తోంది. లోకేష్ కనగరాజ్ గత చిత్రాలు విక్రమ్ మరియు మాస్టర్ లు మూడు గంటల నిడివి తో వచ్చాయి. కానీ లియో మాత్రం 20 నిమిషాలు తక్కువ నిడివితో రాబోతున్న నేపథ్యంలో విజయ్ ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విజయ్ సినిమా నిడివి మూడు గంటలు ఉంటేనే తమ అభిమాన హీరో ను ఎక్కువ సమయం చూసుకునే వీలు ఉంటుందని భావిస్తున్నారు. కానీ లోకేష్ కనగరాజ్ ఆ అవకాశం లేకుండా తక్కువ నిడివితో సినిమా ను తీసుకు రాబోతున్నాడు అని పెదవి విరుస్తున్నారు. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ నుండి రాబోతున్న లియో లో ఎన్నో సర్ ప్రైజ్ లు ఉండటం ఖాయం. అన్ని సర్ ప్రైజ్ లను కూడా 2 గంటల 39 నిమిషాల రన్ టైమ్ లో చూపించగలరా అంటూ కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ హీరోగా త్రిష హీరోయిన్ గా చాలా కాలం తర్వాత కలిసి నటించడం వల్ల అంచనాలు భారీగా ఉన్నాయి. అనిరుధ్ అందించిన ఈ సినిమా పాటలకు మంచి రెస్పాన్స్ దక్కుతుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు.

కరీనా కపూర్ జానే జాన్ టాక్ ఏంటి..?

బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ తన ఫస్ట్ ఓటీటీ మూవీ జానే జాన్. సునయ్ ఘోష్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా జపాన్ నావెల్ డివోషన్ ఆఫ్ సస్పెక్ట్ ఎక్స్ స్ఫూర్తితో తెరకెక్కింది. ఈ సినిమాలో జైదీప్ అహ్లావత్, కరీనా కపూర్, విజయ్ వర్మ నటించారు. అయితే ఆల్రెడీ మలయాళ డైరెక్టర్ జీతూ జోసెఫ్ ఆ జపాన్ మూవీ డివోషన్ ఆఫ్ సస్పెక్ట్ ఎక్స్ తోనే దృశ్యం సినిమా చేశాడు. దృశ్యం 1 మాత్రమే కాదు దృశ్యం 2 ని కూడా ఆయన తెరకెక్కించారు. మోహన్ లాల్ లీడ్ రోల్ లో దృశ్యం 1, 2 సినిమాలు సౌత్ ఆడియన్స్ ని మాత్రమే కాదు హిందీ ప్రేక్షకులను మెప్పించాయి. ఇక ఇప్పుడు ఆ సినిమాలు స్ఫూర్తిగా పొందిన చేసిన జానే జాన్ సినిమాను చూసి ప్రేక్షకులు దృశ్యం ని రిలేట్ చేసుకునే అవకాశం ఉంది. జానే జాన్ సినిమా కథ అదే అయినా ఇందులో దర్శకుడు కొన్ని మార్పులతో కొత్తగా సెటప్ చేశాడు. సినిమాలో హైలైట్స్ ఇవే జానే జాన్ సినిమా క్రైం మిస్టరీని త్వరగానే రివీల్ చేసి ఆడియన్స్ ని మొదటి నుంచి సినిమాకు ఎంగేజ్ అయ్యేలా చేస్తుంది. అయితే డ్రామా ఎక్కువవడం వల్ల కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. జైదీప్ తన పెర్ఫార్మెన్స్ తో మెప్పించాడు. అతని పాత్ర సినిమాకు బలం అనిపిస్తుంది. కరీనా కపూర్ కూడా తన నటనతో మెప్పించింది. విజయ్ పోలీస్ పాత్రలో పర్వాలేదు అనిపించాడు. సినిమాలో లోపాలను పక్కన పెడితే జానే జాన్ ఓకే అనేలా ఉంది. నరేషన్ స్లో అవడం వల్ల ట్విస్ట్ లో పెద్దగా ఇంప్యాక్ట్ కలిగించదు. సినిమా చూస్తున్నంత సేపు దృశ్యం సినిమా గుర్తుకొస్తుంది. అయితే కొత్త పాత్రలు కొత్త తారలు సినిమాలు మరో థ్రిల్ కలిగిస్తాయి. ఓటీటీ ఆడియన్స్ కు ఈ వీకెండ్ కు జానే జాన్ మంచి ఎంటర్టైనింగ్ అందిస్తుందని చెప్పొచ్చు. దృశ్యం తరహా సినిమాలు ఇష్టపడే వారికి ఈ సినిమా నచ్చే అవకాశం ఉంది. మన దగ్గర కన్నా ఓటీటీ సినిమాలను బాలీవుడ్ ఆడియన్స్ ఎక్కువ చూస్తారు. కాబట్టి జానే జాన్ సినిమాకు ఈ పాజిటివ్ టాక్ మూవీని ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువయ్యేలా చేస్తుందని చెప్పొచ్చు. కరీనా కపూర్ మొదటి ఓటీటీ మూవీ పాజిటివ్ టాక్ తెచ్చుకోవడం ఆమె ఫ్యాన్స్ కి ఫుల్ జోష్ అందిస్తుంది.

నయనతార నెక్ట్ మూవీకి జీరో కట్స్ తో ఎ సర్టిఫికేట్

లేడీ సూపర్ స్టార్ నయనతార యొక్క తాజా చిత్రం, షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన జవాన్ బాక్సాఫీస్ సెన్సేషన్‌గా మారింది. 1000 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. అట్లీ ఈ బ్లాక్ బస్టర్ కి దర్శకత్వం వహించాడు. మరో లేటెస్ట్ న్యూస్ ఏంటంటే, నయనతార యొక్క రాబోయే తమిళ చిత్రం ఇరైవన్, సెప్టెంబర్ 28, 2023న థియేటర్లలో విడుదల చేయడానికి షెడ్యూల్ చేయబడింది.తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఇది ఎటువంటి కట్స్ లేకుండా ఎ సర్టిఫికేట్ పొందింది. దర్శకుడు అహ్మద్ హెల్మ్ చేసిన ఈ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ కి యువన్ శంకర్ రాజా సంగీతం అందించగా, ప్యాషన్ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మించడం జరిగింది.

Edited, Printed Published & Owned by ASVI Media Pvt, Printed at ASVI Media Pvt Ltd, Road no 10 Banajarahills Hyderabad-500080. TS.
And Published at Road no 10 Bnajarahills Hyd-80. ASVI Media RNI TELTEL/2021/55761.